ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★★ Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంబాట్లు	కాలం అం, 1కి	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 179 :: సికిందరాబాద్, 1-4-1961 శనివారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

మంత్రుల నియామకంపై సలహాకై శ్రీ సంజీవయ్య ఢిల్లీ పయనం

ఉభయ వర్గాల మధ్య ఐదు రోజులపాటు జరిగిన చర్చలు ఎటూ తేలని పరిస్థితి

బ్రహ్మానందరెడ్డి డజను పేర్లు సూచించినప్పటికీ ముఖ్యమంత్రికి నచ్చలేదని వార్త

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

కొత్త మంత్రుల నియామకాన్ని గురించి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తాము ఇక్కడ కానుప్పుడు బ్రహ్మానందరెడ్డి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డితో జరిపిన చర్చల ధోరణిని బహుశా అధిష్ఠాన వర్గానికి వివరించటానికిగాను ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేటి సాయం కాలం విమానంలో ఢిల్లీకి వెళ్లారు.

ఉభయవర్గాల మధ్య వివిధ వివాదాంశాలపై శ్రీయుతులు ఎం. వి. కృష్ణప్ప, శ్రీరాములు రెడ్డి మధ్యవర్తిత్వం ఫలితంగా ఎలా రాజీ కుదిరినది. అతర్వాత కాంగ్రెస్ శాసనసభా పార్టీ కార్యవర్గానికి రాజీనామా చేయటం ఎలా ఏకగ్రీవ ఎన్నికలు జరిగిందీ కూడా ముఖ్యమంత్రి అధిష్ఠాన వర్గానికి వివరించ గలరని విషయజ్ఞులు భావిస్తున్నారు.

శ్రీయుతులు కృష్ణప్ప, శ్రీరాములు రెడ్డి ఈరోజు ఉదయం ఇక్కడనుంచి బెంగుళూరు ప్రయాణమై వెళ్ళారు. ఇక్కడ ఉన్న ఐదురోజులలో వారు రాజీపథకంలో, ముఖ్యంశమైన కొత్త మంత్రుల నియామకం విషయంలో ఇబ్బందులను పరిష్కరించుకోటానికి ఉభయవర్గాల నాయకులు ముఖాముఖి చర్చలు జరిపేటట్టు చేయటంలో సఫలు లైనారు. విమానంలో ఎక్కేముందు వారు విలేకరులతో ముచ్చటిస్తూ ఈరోజు సాయంకాలం లోగా "చాలా సంతోషకరమైన" వార్త వినిపిస్తానని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తమకు మాట ఇచ్చినట్లు చెప్పారు

మూడు సమావేశాలు డజన్ పేర్లు

ముఖ్యమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఒక వక్కన శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మరో వక్కన గత మూడు రోజులలో మూడు సమావేశాలు జరిపారు ఆఖరి సమావేశం ఈరోజు మధ్యాహ్నం జరిగినది అతర్వాత ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణ నై వెళ్ళారు

ఈ మూడు రోజులపాటు జరిగిన చర్చలలో ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రికి అంగీకారయోగ్యమైన ముగ్గురు వ్యక్తులవరో ఎన్నుకోటానికిగాను కనీసం డజన్ పేర్ల నైనా సూచించారని తెలుస్తున్నది.

అయితే అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారాన్ని బట్టి ముఖ్యమంత్రి కొత్త మంత్రుల నియామకం విషయంలో సంపూర్ణాధికారం తనకి ఉండాలని పట్టుపట్ల ఎ హం చ పట్టునా అనే విషయంలో శ్రీ నెహ్రూ తదితర నాయకుల సలహా కోరగలరని తెలుస్తున్నది

ముఖ్యమంత్రి, తిరుగుబాటు వారికి చెందిన ఆయన సహచరుల మధ్య రాజీపర్చటం విఫలమైనాయని అనటానికి వీలు ఇప్పుడు వీలు లేనప్పటికి తిరుగుబాటు వర్గంతో రాజీ కుదుర్చుకోవాలని శ్రీ సంజీవయ్యను ఢిల్లీ బండితంగా ఆదేశిస్తే తప్ప ఉభయపక్షాలమధ్యవిభేదాలు మరింత తీవ్రం అయ్యే ప్రమాదం లేకపోలేదు

పిద్యామంత్రి రాజీనామా సమస్య

హైకోర్టు తీర్పును పురస్కరించుకొని విద్యారంగాలా శాఖల మంత్రి శ్రీ ఎస్ బి పి పటాభిరామారావు సమర్పించిన రాజీనామాను అంగీకరించే విషయంలో కూడా ముఖ్యమంత్రి ప్రధాని సలహాను కోరగలరని తెలుస్తున్నది

కాంగోలో సమితి కార్యక్రమాల వ్యయం

నెలకు 80 లక్షలు మించరాదని బడ్జెట్ సంఘం తీర్మానం

న్యూయార్కు, మార్చి 31

కాంగోలో సమితి కార్యకలాపాల నిర్వహణకు అవసరమయ్యే ఖర్చులను చెయ్యడానికి ఏప్రిల్ 21 వ తేదీ వరకు హేమర్ షెల్డుకు అధికారాన్నిస్తూ సమితి బడ్జెట్ సంఘం నిన్న ఒక తీర్మానాన్ని చేసింది ఈ ఖర్చులు నెలకు 80 లక్షల డాలర్లకు మించరాదని ఈ సంఘం నిర్ణయించింది. ఈ సందర్భంలో ఇండియా ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 38 ఓట్లు ప్రతికూలంగా రష్యా కూటమి రాజ్యాల వోట్లు వచ్చాయి 23 రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు వచ్చే ఏప్రిల్ 21 నాటికి జనరల్ అసెంబ్లీ సమావేశాలు ముగుస్తాయి ఈ గడువు ముగిసేలోగా కాంగోలో వ్యయానికి సంబంధించి జనరల్ అసెంబ్లీ శాశ్వతమైన ఏర్పాటును చేయవలసి ఉన్నది.

లాటిన్ అమెరికా రాజ్యాల ముసాయదా తీర్మానం

ఐక్యరాజ్యసమితి, మార్చి 31

1961లో కాంగోలో సమితికి అయ్యే వ్యయం లోనుంచి సూటికి 20 వంతులు భద్రతామండలిలో సభ్యత్వంగల అగ్రరాజ్యాలు భరించాలని కోరుతూ 18 లాటిన్‌అమెరికన్ దేశాలు నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినవి.

తక్కిన మొత్తంలో 25 వంతులు కాంగోలో 10 లక్షలడాలర్లకు మించిన ప్రభుత్వ; ప్రైవేట్ పెట్టుబడులు కల దేశాలు భరించాలని కూడా ఆ ముసాయిదా కోరుతున్నది.

ఇక తక్కిన భాగం సమితిలో సభ్యత్వంకల అన్ని దేశాలు సమితి బడ్జెట్‌కు సాధారణంగా చెల్లించే మొత్తాల నిష్పత్తిలో చెల్లించాలని ఆ ముసాయిదా పేర్కొన్నది.

కలొంజిచే ప్రధాని బాధ్యతల స్వీకారం

లియోపాల్డ్‌విల్లి, మార్చి 31

స్వతంత్రాధికారాలు కల గనుల రాష్ట్రం దక్షిణకటాంగా ఆధ్యక్షుడు అల్బర్ట్ కలోంజి తానే ప్రధానిగా ఒక కొత్త ప్రభుత్వాన్ని స్థాపించినట్టు కంగోలీ వార్తాసంస్థ తెలుపుతున్నది

దక్షిణ కసాయి ఒక పార్లమెంటును కూడా ఏర్పాటు చేస్తారట

పభుత్వ రంగంలో కొలి నూలు మిల్లు

బెంగాల్ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

కలకత్తా, మార్చి 31

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో కళ్యాణి అనే గ్రామంలో 50 వేల కిదుళ్ళు కల ఒక నూలు మిలును పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ నేడు ప్రారంభోత్సవం జరిపారు

ప్రభుత్వరంగంలో స్థాపించిన తొలి నూలుమిలు ఇదే రెండున్నర కోట్ల వ్యయంతో దీనినినిర్మించారు.

ఒరిస్సా రాష్ట్ర రజతోత్సవం

కటక్ ఏప్రిల్ 1

ఒరిస్సా రాష్ట్రం నేడు రజతోత్సవాన్ని జరుపుకొంటుంది ఒరియా భాష మాటాడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నేటికి 25 సంవత్సరాలు పూర్తవుతుంది ఈ సందర్భంలో గవర్నర్ శ్రీ వై ఎన్ సుక్తంకర్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలను అందజేస్తూ ఒక సందేశం ఇచ్చారు

అమెరికా రాకెట్ ప్రయోగ వైఫల్యం

వాండెన్‌బర్ వైమానిక స్థావరం కేలిఫోర్నియా, మార్చి 31

అమెరికా వైమానికశాఖవారు నేడు ఇక్కడ ప్రయోగించిన డిస్కవరర్ 22వ ఉపగ్రహం విఫలమైనది

నాగపూర్‌లో విదర్భ వాములపై కాల్పులు

ఒకని మరణం: అల్లర్లనుసహించమని ముఖ్యమంత్రి చవాన్ హెచ్చరిక

నాగపూర్, మార్చి 31

నాగపూర్ పట్టణంలోని మర్కాసాత్. ఇత్వారీ వాడలలో నిన్నరాత్రి ఈ రోజు ఉదయం దౌర్జన్య చర్యలకు దిగిన మూకలపై పోలీసులు మూడు నార్లు జరిపిన కాల్పులలో ఒకడు మరణించటం, అనేక మంది గాయపడటం జరిగినది.

రాళ్లు రువ్వటానికి పూనుకొన్న ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు అనేకసార్లు లాఠీ ఝుళిపించారు ప్రయోగం లేశారు మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వై బి చవాన్ 48వ జన్మ దినం సందర్భంగా అయనకు నిధి సమర్పించటానికి నగరంలో సభ ఏర్పాటు చేసినందుకు నిరసనగా నిన్న మధ్యాహ్నం జరిగిన ప్రదర్శనను పురస్కరించుకొని ఈ అల్లర్లు ప్రారంభమైనాయి

నిన్న అర్ధరాత్రి దాటిన తరువాత నాగవిదర్భ ఆందోళన కారులు కార్పొరేషన్‌కు చెందిన ఒక గిడ్డంగిని లూటీ చెయ్యడానికి ప్రయత్నించగా, ఆ గిడ్డంగి వాపలా పోలీసులలో ఒకరు తుపాకి కాల్పులు జరిపారు

సుమారు 6 వేల మంది వరకు ఉన్న ఈ ప్రదర్శకులు రాళ్ళు రువ్వడానికి కూడా పూనుకున్నారు

ఈ గిడ్డంగి ప్రాంతంలో గస్తీ జరుపుతున్న 16 మంది పోలీసులలో 10 మంది ప్రదర్శకులు రువ్విన రాళ్ళ దెబ్బలకు గాయపడటం తలుస్తున్నది వీరిలో ఒక పోలీసుకు ఒక కన్ను పూర్తిగా దెబ్బతిన్నదట

పోలీసు కాల్పులలో గాయపడిన వ్యక్తిని చికిత్సనై అస్పత్రికి కొనిపోతుండగా అయిన మార్గ మధ్యంలో మరణించాడు

ముఖ్యమంత్రి శ్రీ చవాన్ నిన్న ఒక ప్రకటన చేస్తూ ఇటువంటి అల్లర్లకు, విధ్వంసక చర్యలకు పూనుకొనడంవల్ల లక్ష్యం లేదించదని నాగ విదర్భ ఆందోళనకారులను హెచ్చరించాడు

పోలీసులు తిరిగి ఈరోజు ఉదయం లూటీలకు, గృహదహనాలకు పూనుకున్న వ్యక్తులపై రెండు సార్లు కాల్పులు జరిపారు ఈ కాల్పులలో గాయపడ్డ వారిలో తొమ్మిది మందిని ఆస్పత్రిలో చేర్పించారు వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది

ఇత్వారీలోని బాంద్రా రోడ్డులో కొన్ని వందల మంది ప్రదర్శకులు ఒక తహేలా ఆఫీసు తగులబెట్టారు అయితే వెంటనే అగ్ని మాపక దళాలు వచ్చి మంటలను చల్లార్చినవి

ఇత్వారీ ప్రాంతంలో ఈరోజు దుకాణాలన్నీ మూతపడినవి.

ఇత్వారీ ప్రాంతంలో బస్సుల రాకపోకలు కూడా నిలిపివేశారు

ఈరోజు మధ్యాహ్నం వరకు పోలీసులు వంద మందికి పైగా అరెస్టు చేశారు

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో గోవా సమస్యకు ప్రాధాన్యం

ప్రధాని నెహ్రూకు జాతీయ సంఘ ప్రతినిధుల సూచన

న్యూఢిల్లీ మార్చి 31

1962 ఆఖరులో గోవా స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు పెద్దగా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో యీ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని గోవా జాతీయ సంఘం ప్రతినిధులు నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని నివేదించారు ఈ ప్రతినిధివర్గంలో ముగురు సభ్యులున్నారు

ఈ ప్రతినిధి వర్గానికి శ్రీ యస్ జె డి సౌజా నాయకుడు వారు నెహ్రూతో 20 నిమిషాలు చర్చించారు

జాతీయ అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా గోవా సమస్యను నెహ్రూతో చర్చించామని, గోవా ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నాగించేందుకు జాతీయ సంఘానికి ఒక కార్యాక్రమం ఉన్నదని నెహ్రూకు వివరించామని శ్రీ సౌజా సమావేశానంతరం ఒక ప్రకటన చేశారు.

భారత దేశంలో నిగోవనకులకు రాబోయే ఎన్నికలలో ఓటింగు హక్కు కల్పించాలని మాడా నెహ్రూకు నివేదించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

ఒకవేళ వచ్చే సాధారణ ఎన్నికలలో గోవనకు ఓటువేసే అధికారం యివ్వటానికి వీలుకలిగే పక్షంలో భారత పార్లమెంటుకు కనీసం లదు గోవనను నామినేట్ చేయాలని కూడా శ్రీ సౌజా సూచించారు

బ్రిటన్‌లో అణ్వాస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు

లండన్, మార్చి 31

ఉదజని బాంబును నిషేధించాలని కోరుతున్న వేలాదిమంది ప్రదర్శనలు నేడు బెర్క్‌షేర్‌లోని ఆల్డర్ మాస్టన్ అణ్వస్త్ర పరిశోధనా కేంద్రం ముందు ఎస్కెర్స్‌లో వెదర్స్ ఫీల్డ్ వద్ద ఉన్న అమెరికా అణుబాంబర్ విమాన స్థావరం ముందు ప్రదర్శనలు జరిపారు.

రాజధానికి 55 మైళ్ళ దూరం నుంచి ప్రారంభమయ్యేమార్చ్‌లలో సుమారు 13000 మంది పాల్గొంటారని భావిస్తున్నారు ఈనాటి జరిగిన ప్రదర్శనలు ఇంతకు ముందుకన్న చాలా పెద్దయెత్తున సాగ గలవని లండన్ సెయింట్ పాల్స్ కేథెడ్రల్‌కు చెందిన జాన్ కాలిస్ అన్నారు.

కాంగోను వలసగా మార్చటానికియత్నం

భారతదేశంపై కటాంగా ప్రభుత్వ ఆరోపణలు

ఎలిజబత్‌విల్, మార్చి 31

తన జనాభా సమస్యను పరిష్కరించుకోవటమే కాంగోలో భారతీయ ప్రభుత్వలక్ష్యమని, పూర్తిగా సామ్రాజ్యవాదుల ధోరణిలో భారతదేశం కాంగోను వలసగా మార్చుకోటానికి యత్నిస్తున్నది కటాంగా ప్రభుత్వం నిన్నరాత్రి ఒక ప్రకటనలో ఆరోపించినది.

కాంగోలో ఇంతకుపూర్వం ఉన్న వలసి ప్రభుత్వంకన్న ఘోరమైన కొత్తవలస ప్రభుత్వాన్ని స్థాపించాలని భారత, ఘనా, రష్యా అరబ్ రిపబ్లిక్ దేశాలు ప్రయత్నిస్తున్నాయని కటాంగా ప్రభుత్వం ఆరోపించినది

లావోస్ సమస్యపై బ్రిటన్ ప్రతిపాదనలు

చైనాకు అభ్యంతరంలేదట

జకార్తా, మార్చి 31

లావోస్ సమస్యా పరిష్కారానికి అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పునరుద్ధరించాలని, 14 రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనల పట్ల చైనాకు అభ్యంతరం ఏమీ లేదని చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ నేడు ఇక్కడ ప్రకటించారు.

హైదరాబాద్, మార్చి 31

కేంద్ర గిడ్డంగిసంస్థ నగరంలో ఒక గిడ్డంగిని ప్రారంభించింది.

రాష్ట్ర మంత్రి వర్గం రాజీనామా చేయాలి

శాసన సభా సమావేశాలను సమీక్షిస్తూ ప్రతిపక్ష నాయకుని పునరుద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 31

ప్రజలపట్ల తమ కనీస విధులనుకూడా నిర్వర్తించలేక పోతున్నది కనుక రాష్ట్ర పరిపాలనను నాగిస్తున్న కాంగ్రెసు మంత్రి వర్గం రాజీనామా ఇవ్వాలని, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నేడు పునరుద్ఘాటించారు.

ఈవేళ ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్య నిన్న శాసనసభలో ప్రకటించిన ముఖ్యమంత్రికి గవర్నరు వ్రాసిన లేఖపట్ల ఈ కనీసం సామాన్యుని కంటికి కనుపించే దానికన్నా ఇంకా లోతుగానే ఉన్నదనే విషయం స్పష్టమైందని పేర్కొన్నారు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షుని నియామకం విషయంలో జరిగిన వ్యవహారమంతా. ముఖ్యరాజకీయాలకు స్వప్రయోజనాలకు పరిపాలనా రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఉపయోగించు కుంటున్న అత్యంత శోచనీయమైన సంఘటన అని శ్రీసుందరయ్య ప్రకటించారు. ఆయనింకా ఇలా అన్నారు:

వాస్తవానికి, సత్యానికి ఏమాత్రం సంబంధంలేని కథలనుచెప్పి సభను మోసం చేయడానికి ముఖ్యమంత్రి ప్రయత్నించడం. ఉపాధ్యక్ష పదవికి సూచించిన పేరుగాని, వాపసుగాని, ఎన్నికచేసిన పేరుగాని తమకిమాత్రం తెలియదని వాదించడం మరీ చోద్యంగా ఉన్నది

అటువంటి మరొ సందర్భంలో సహకార మంత్రి కూడా సభను మోసం చెయడానికి చూశారు హైకోర్టువారి తీర్పును దుమపుతూ అయిన తమకు వ్యతిరేకంగా ఉన్న ప్రస్తావనలను నవలి పెట్టి, తీర్పులోని ఒకభాగాన్ని మాత్రమే సభలో చదివారు. అయితే భారతులు ప్రాసిన ఉత్తరంపల ప్రజలకు వాస్తవం తెలిసింది వారు సుప్రభుత్వానికిపంపించడమేకాక వాస్తవ ప్రభుత్వ సలహాను పొందవలసిన అవసరం కూడా ఉన్నదని ప్రదర్శించ విశదమవుతున్నది ఈ సందర్భంలో శాసనసభలో జరిగిన వ్యవహారాల రికార్డులను కూడా తెప్పించుకోకుండా త్వరపడి. వాస్తవాలను నిరాకరిస్తూ ముఖ్య మంత్రికి గవర్నరు పంపిన వివరణ విషయం కూడా పరిశీలనార్హమైంది:

విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్ష పదవికి నామినేషనుల విధానం సరికాదనీ, రాష్ట్ర గవర్నరు సమాజంగానే విశ్వకళాపరిషత్తుకు బాన్సులరు అయ్యే పదవికూడా సరికాదని తమ పార్టీ తలపుపుట్టు అంతర్యంతరాలలో వాస్తవం ఉన్నదని యీ సంఘటన మరోసారి రుజువు చేసింది.

ఉద్దేశ పూర్వకంగా శాసన సభను సక్రమార్థం పక్షంచడానికి ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం సహకార్యకుల భంగం క్రిందకి వస్తుందో? అన్న విషయాన్ని మేం పరిశీలిస్తున్నాం అని శ్రీ సుందరయ్య ప్రకటించారు

సమస్యతో సమాపిస్తున్న శాసనసభ బడ్జెటు సమావేశాలను సమీక్షించడానికి శ్రీ సుందరయ్య ఈ పత్రికా గోష్ఠిని ఏర్పాటు చేశారు మంత్రివర్గం

(మిగతా 2 వ పేజీలో)

రైలు ప్రమాదంలో 30మందికిగాయాలు

ఇటార్సీ-భూస్వాల్ మార్గంలో సంఘటన

బొంబాయి, మార్చి 31

సెంట్రల్ రైల్వేలో కోహబాడ్, డొంగర్‌గామ్ స్టేషన్ల మధ్య ఇటార్సీ-భూస్వాల్ ప్రయాణీకుల రైలు ఈ రోజు ఉదయం ఒక సరుకుల రైలుతోడీ కొన్న ఫలితంగా 30 మందికి 22 మంది ప్రయాణీకులు, ఎనిమిది మంది రైల్వే ఉద్యోగులు-గాయపడ్డట్టు భూస్వాల్‌లోని రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ పత్రికనుంచి వచ్చిన టెలిగ్రామునుబట్టి తెలుస్తున్నది.

15 మందికి చాలా స్వల్ప గాయాలు తగిలాయని, అయితే రైల్వే ఉద్యోగులను వెద్య పరీక్ష నిమిత్తం భూస్వాల్ ఆస్పత్రికి పంపారని ఆ టెలిగ్రాం తెలుపుతున్నది

అస్తి నష్టం కూడా చాలా తక్కువ పరిమాణంలో జరగినట్టు వార్తలు

ప్రయాణీకుల రైలుయొక్క ఇంజను సరుకుల రైలుకు రైలువెనుక భాగాన్ని ఢీకొన్నది ఏ రైలుపట్టాలు తప్పాలేదు నగుక ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు ఎటువంటి అవరోధం ఎర్పడలేదు.

నేపాల్‌లో అరెస్టులు

భాట్మాండూ, మార్చి 31

గతవారం అల్లరకు గురిఅయిన నేపాల్ పశ్చిమజిల్లాలో 150 మందిని అరెస్టు జేసినట్టు ఇక్కడికి అందిన అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

అరెస్టుచేసిన వారిలో 74 మందిని ఇక్కడికి తీసుకొని వచ్చారు.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి పరోక్ష మార్గమే ఉత్తమం

భారత-పాకిస్తాన్ సాంస్కృతిక మహాసభను ప్రారంభిస్తూ నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, మార్చి 31

"జీవిత సమస్యలను పరిష్కరించుకోవటంలో ప్రత్యక్ష మార్గం తరుగా జయప్రదంకాదు యుద్ధకాలంలోకాని, శాంతి కాలంలోకాని పరోక్ష పద్ధతే ఇందుకు ఉత్తమమైన మార్గం అదే ప్రయోజనకారి" అని ప్రధాని నెహ్రూ నేడు భారత - పాకిస్తాన్ సాంస్కృతిక మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

అయన ఇంకా ఇలా అన్నారు:

"పరిణత చింత పోకడలవల్ భారత-పాకిస్తాన్‌ల మధ్య అనేక సమస్యలు వివాదాలు ఉన్నాయి ప్రపంచ చరిత్రలో దీనికి సరిత్రైన సామ్యం లేదు. అందువల్ల పరోక్ష సాంస్కృతిక పద్ధతి ద్వారా యీ ఉభయ దేశాల సమస్యలను పరిష్కరించు కోవటం ఉచితం. ప్రత్యక్ష పద్ధతి ద్వారా అయితే ఉద్రేకాలు రెచ్చి సమస్యల పరిష్కారం క్లిష్టమవుతున్నది

భారత - పాకిస్తాన్ సమస్యలను పరిష్కరించుకో దానికి ప్రచ్ఛన్న యుద్ధ వైఖరి అవాంఛనీయమని అయిన హెచ్చరించారు ప్రపంచంలో యీ వైఖరి జయప్రదం కాలేదు.

మిగతా 6వ పేజీలో

మనోనో కటాంగా వశం కావటంతో తీవ్ర పరిస్థితి

అవసరమైతే సేనలను పంపటానికి సమితి అధికారుల సన్నాహాలు

లియోపాల్డ్‌విల్, మార్చి 31

లుముంబా అనుకూలురైన చాలుబాతెగవారి నుంచి మనోనో పట్టణాన్ని అధ్యక్షుడు షోంబె దళాలు పశపరచుకొన్న సంఘటన దృష్ట్యా అవసరమైతే కటాంగాకు సేనానిమ పంపటానికిగాను అందుబాటులో ఉన్న విమానాలను సిద్ధంగా ఉంచాలని ఐక్యరాజ్య సమితి నేడు ఉత్తర్వు చేసినది.

విమానాల మామూలు ప్రయాణాలన్నీ రద్దు చేశారు ఇప్పుడు లియోపాల్డ్‌విల్లివిమానాశ్రయంలో సుమారు డజన్ విమానాలు సిద్ధంగా ఉన్నాయి

ఇటీవల మొరాకో తన సేనలు ఉపసంహరించుకోవటంలో కటాంగాలో సమితిసైన్యంబలంతగ్గిపోయింది లియోపాల్డ్‌విల్లిలోను, పరిసరాజిల్లాలలోనుమాత్రం 4వేల మందిసైనికులు ఉన్నారు. పిరంతా ట్యూనీషియా వారు.

భారతదళాలను పంపేఆలోచన లేదు

ఈ నెలలోనే ఇక్కడికి వచ్చిన భారత దళాలను కటాంగా పంపే కార్యక్రమం ఏదీ లేదని సమితి ప్రతి

మిగతా 6వ పేజీలో

వాయిదాల మీద సైకిళ్లు ఇవ్వబడును

హర్క్యులెస్ సైకిలు

ఆయిల్ బాత్ ఫుల్‌గేరుతోను, బెల్, లాకస్తాండు, విట్‌కాప్ పొడుగుసీటు మరియు క్యారేజి, ఫ్రేమ్ లాకుతోసహా పొందగలరు.

వాయిదా నెల 1కి రు 24-00 వాయిదాలు 12

ప్రతీనెల ఒక కలువు కలపబడును. కలువులో వచ్చిన మెంబరు మిగతా వాయిదాలకు సొమ్ము కట్టనవసరంలేదు.

స్టాకు వున్నంతవరకూ మెంబర్లను చేర్చుకొందుము. మీకు కావలసిన సైకిళ్ళకు వెంటనే ఆర్డ్యాన్సుగారు. 24/- (అరవై నాలుగు రూపాయలు) మనియార్డరు ద్వారా సొమ్ము పంపించి మీ మెంబరును రిజర్వు చేయించుకొనవలయును మీకు ఏ కంపెనీ సైకిళ్లు కావలసినప్పటికీ ధర తేడా తీసుకొని యివ్వబడును. అడ్వాన్సుతో ఆర్డరు యీ క్రింది యిడ్రెసుకు పంపించవలయును.

మొదటగా సైకిళ్లు గావలసినవారు యివ్వబడు యీ సొమ్ము చేరిన వెంటనే యిన్సిమెంటు పారములు పంపించబడును.

గవర్నమెంటు బాంకులు, అంబాడ్యాంకు పేరు, ఇంకా ఇతర కంపెనీల పేర్లమీద కొనబడును మీకు కావలసిన సైకిళ్ళకు అన్ని వివరములకు యీ క్రింది యడ్రెసుకు వ్రాయవలయును

శ్రీ రామకృష్ణా ఏజన్సీస్, (రిజిష్టర్డు)

పెరవలి - తణుకు తాలూకా, వ. గో. జిల్లా.

నిరాయుధీకరణ సమస్యపై చర్చ వాయిదా

—:(0):—

అమెరికా, రష్యాల సంయుక్త తీర్మానానికి సమితి రాజకీయ సంఘం ఆమోదం

న్యూయార్కు, మార్చి 31

వచ్చే సెప్టెంబరువరకు నిరాయుధీకరణ సమస్యపై చర్చను వాయిదా వెయ్యాలనీ కోరుతూ అమెరికా, రష్యాలు సయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని సమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం నేడు ఆమోదించింది.

1959తరువాత అమెరికా, రష్యాలు సంయుక్తంగా తీర్మానాన్ని ప్రతిపాదించడం ఇదే ప్రథమం

అమెరికా ప్రతినిధి సీ వెన్సన్ ప్రసంగిస్తూ నిరాయుధీకరణ చర్చలకు తాము సంసిద్ధంగా ఉన్నామనీ, ఈ చర్చలు సఫలం కాగలవనే భావిస్తున్నామనీ అన్నారు.

రష్యా ప్రతినిధి గ్రోమికో ప్రసంగిస్తూ అమెరికా అభిప్రాయాలను పరిశీలించినమీదట జనరల్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలోనే ఈసమస్యపై చర్చజరగాలనీ పట్టుబట్టరాదని నిశ్చయించినదని అన్నారు

నిరాయుధీకరణసమస్యను కెన్నెడీ ప్రభుత్వం క్షుణ్ణంగా అవగాహన చేసుకొనడానికి ఈవేసవికాలం అఖరు వరకు వ్యవధి అవసరమనీ, అంత వరకు ఈసమస్యపై చర్చనువాయిదా వెయ్యాలనీ అమెరికా ప్రభుత్వం కోరిన కోర్కెను రష్యా ఆమోదించిన ఫలితంగా ఈవాయిదాసంభవమైనది

ఈ సమస్యపై రష్యా, అమెరికాలు జూన్, జూలైలోకూడా చర్చలు సాగించగలవనీ, ఆ తరువాత ఒక వ్యవస్థ ఆధ్వర్యంలో లాంఛనప్రాయంగా సంభాషణలు ప్రారంభించగలవనీ ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ సమస్యపై చర్చను వాయిదా వేయడానికి రష్యా అంగీకరించినందుకు వాషింగ్టన్‌లో అమెరికా అధికారులు తమ హర్షం వెల్లడించారు అణ్వస్త్రప్రయోగాల నిషేధం సమస్యపై కూడా రష్యా ఒప్పందానికి అంగీకరించ గలదన్న ఆశాభావాన్ని విదేశాంగశాఖ ఉద్యోగులు వ్యక్తంచేశారు.

సింహళంలో సైనికుల శెలవుల రద్దు

ఫెడరల్‌పార్టీ ఉద్యమందృష్ట్యా ప్రభుత్వం చర్య

కొలంబో, మార్చి 30

ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రభుత్వోద్యోగులకు, సైనికులకు శెలవులను రద్దుచేస్తూ ప్రభుత్వం నిన్నొక ప్రకటన చేసినది బూటా హక్కుల సమస్యపై ఫెడరల్‌పార్టీ చేస్తున్న సత్యాగ్రహం దృష్ట్యా ప్రభుత్వం యీ చర్యలను తీసుకున్నట్టు తెలుస్తున్నది. అయితే దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించే అవకాశాలు లేవని అధికార వర్గాలవారు భావిస్తున్నారు. మరోవారంపాటు ప్రభుత్వం కొత్త చర్యలు వేటినీ తీసుకొనదని పరిస్థితిని అప్రమత్తతతో పరిశీలిస్తూ ఉండగలదనీ తెలుస్తున్నది ఫెడరల్‌పార్టీ ఉద్యమం ప్రారంభమై నేటికి 41 రోజులైనది ప్రభుత్వం నిన్న చేసిన ఒక ప్రకటన ప్రకారం జాఫ్నా, వవూనియా, మన్నేర్, ట్రింకోమలి, బట్టికలోవా నగరాలలో పరిస్థితిలో మార్పేమీ లేదని తెలుస్తున్నది ఫెడరల్‌పార్టీ పికెటింగ్ మామూలుగా సాగుతూనే ఉన్నది

విశ్వవిద్యాలయాల చట్టానికి సవరణ

బిల్లుకు ఉత్తర ప్రదేశ్ శాసన సభ ఆమోదం

లక్నో, మార్చి 31

ఉత్తర ప్రదేశ్ విశ్వవిద్యాలయాల చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన ఒక బిల్లును శాసనసభ నిన్న 74-21 వోట్లతో ఆమోదించింది ఆలోచన పరంలో కూడా ప్రతిపక్ష సభ్యులు ఈ బిల్లు అంశాలను నిశితంగా విమర్శిస్తూ దీనివల్ల విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తికి స్థైర్యం భంగం కలుగ గలదని అన్నారు ఈ బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం ఒక బాధ్యతారహితమైన తప్పును చేసిందని శ్రీ ఉగ్రసేన్ విమర్శించారు జనసంఘం సభ్యుడు శ్రీ గోవిందసింగ్ ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకానికి సంబంధించిన నిబంధనలు చెయ్యడానికి మొత్తం డిగ్రీ కంటే ఎక్కువ కలిగి బోధనను ఏర్పాటు చేసి విద్యార్థులపై ఇతర రాష్ట్రాలతో సమానంగా ఆంక్షలు ఒప్పాలని సూచించారు.

మురుగు కాలువల పథకానికి మరో రు. 1 583 ల మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజయవాడ పురపాలక సంఘం అభ్యర్థించింది.

బాంకాక్ చర్చలలో కాశ్మీర్ ప్రస్తావన

పాకిస్తాన్ విదేశాంగమంత్రి కాదిర్ వెల్లడి

బాంకాక్, మార్చి 30

బాంకాక్‌లో జరిగిన అగ్నేయాసియా కూటమిరాజ్యాల సమావేశంలో కాశ్మీరు సమస్య ప్రస్తావన వచ్చిందనీ ఈ కూట మిప్రాంతంలో ఉన్న ప్రమాద గర్భిత సంస్థలలో ఇది ఒకటనీ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి కాదిర్ నిన్నిక్కడ అన్నారు కాశ్మీర్‌కు ప్రస్తుతం ఉన్న అసిర ప్రతిపత్తి ఫలితంగా ఇండియా, పాకిస్తాన్‌లకు విశేష ధనవ్యయం అవుతున్నదని ఆయన అన్నారు కాశ్మీరు సమస్యా పరిష్కారానికి పాకిస్తాన్ అనేకమైన అనుకూల చర్యలను తీసుకున్నదని కూడా ఆయన అన్నారు.

అంగోలాలో తిరిగి అల్లర్ల ప్రజ్వలన

లువాండా (అంగోలా.) మార్చి 30

గత గురువారంనాడు లువాండాలో తిరిగి అల్లర్లు చెలరేగాయనీ ఈ అల్లర్లలో కనీసం ఒక ఆఫ్రికన్ మరణించాడనీ తెలుస్తున్నది. ఉత్తర అంగోలా నుంచి వచ్చిన ఇద్దరు తిరుగుబాటుదారులు ఒక చర్చిలో దాగుకొనగా పోలీసులు వారిపై కాల్పులు జరిపారు అంగోలా సరిహద్దు జిల్లాలో కూడా పోలీసులతో జరిగిన ఘర్షణలో ఒకఆఫ్రికన్ మరణించాడు.

మాతృదేవత ఆశీస్సుల బలం

నాగపూర్, మార్చి 31

తాను అనువిధాలా ఉన్నత స్థితిని చేరడానికి తనతల్లి ఆశీస్సుల బలమే కారణమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై బి చావన్ నేడిక్కడ అన్నారు తన 48వ జన్మదినోత్సవ సందర్భంలో తన గౌరవార్థం జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "ముఖ్యమంత్రి" అన్నపదానికి అరమేమిటోకూడా ఆ అమాయకురాలికి తెలియదనిఆయన అన్నారు. తన చినకొడుకు (చావన్) ఎక్కువ పర్యటనలు అవసరమైన ఉద్యోగం ఏదో చేస్తున్నాడని మాత్రమే ఆమెకు తెలుసుఅని ఆయన అన్నారు. మిత్రులంతా తనకే సన్మానం చేసినసందర్భంలో తన ఉన్నతికి సర్వవిధాలా కారకురాలైన మాతృదేవతను స్మరించడం తన కర్తవ్యమని ఆయన కృతజ్ఞతాపూరిత హృదయంతో అన్నారు

మహావీర జయంతి

హైదరాబాద్ మార్చి 30

మారణాయుధాల పరిశోధన ఫలితంగా భీతావహమై ఉన్న మానవాళికి "మహావీరుని" సందేశమే శరణ్యం అని శ్రీ పి ఎల్ బండారి నేడిక్కడ "మహావీర" జయంతి ఉత్సవాలను సందర్భంలో "పారడైస్" సినిమా హాలులో ఏర్పాటయిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు

జంట నగరాల జైన సంఘం ఈ సభను ఏర్పాటు చేసింది

శ్రీ శివ మోహనలాల ప్రసంగిస్తూ మహావీరుని సూక్తులను నిత్య జీవితంలో అనుసరించటం పిల్లనే జయంతిఉత్సవాలను జరుపుకొనటం ద్వారా ఆమహాత్ముని గౌరవించిన వారమౌతామని అన్నారు.

శ్రీ ఎమ్ అయ్యంగార్ శ్రీ శాంతిలాల్ శాంత్యా శ్రీ మెనక్‌లాల్ కూడా ప్రసంగించారు.

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి ఉదార పెన్షను నియమావళి

—:(0):—

వర్తింప చేయడానికి మంత్రివర్గ నిర్ణయం

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 31

భారత ప్రభుత్వం వారి ఉదార పెన్షను నియమాలను రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది కంతటికి వర్తించాలని ఈవేళ ఉదయం జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించారు అయితే ఈ అమలు పూర్వం నుండి ఒకటి

1960 భారత వారాల చట్టం 59వ విభాగాన్ని సవరించాలని కూడా మంత్రి వర్గం తీర్మానించింది

ఎస్కిలల సంఘం వారు సూచించినట్టు ప్రస్తుత నియోజక వర్గాలను ఏక సభ్య నియోజక వర్గాలుగా విభజించే ప్రతిపాదనను కూడా మంత్రి వర్గం చర్చించింది మంత్రి వర్గం అభిప్రాయాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తారు.

సికిందరాబాదు రేస్‌కోర్సును ఇంముందు హైదరాబాదు రేస్ క్లబ్‌గా వ్యవహరించాలనీ, మరో 5 సంవత్సరాల వరకు ఈ క్లబ్బువారు బెటింగ్ భిజు' నిర్వహించడానికి అనుమతిస్తూ మంత్రి వర్గం తీర్మానించింది.

కాకినాడ రెడ్డిమహాజన సంఘం

కాకినాడ, మార్చి 31

కాకినాడ "రెడ్డిమహాజన సంఘ" సర్వసభ్య సమావేశము శ్రీ డి విద్యాసాగర్ స్కూలు అవరణలో ఈ నెల 26 న శ్రీ గొందేశి అప్పలరెడ్డి అధ్యక్షతను జరిగింది. సభకు 500 లకు పైగా సభ్యులు విచ్చేసి పలువురు సంఘ సభ్యులేగాక ప్రత్యేక ఆహ్వానితులైన శ్రీ చింతా సుబ్బారావు యమ్ ఎ. యల్ యల్ బి, శ్రీ జి. రామచంద్రరావు బి ఎ, బి యల్, శ్రీ గరికిన సత్తిరాజు కూడా సంఘ పురోభివృద్ధికై సలహాలిస్తూ ఉపన్యసించారు పేదవిద్యార్థుల హాస్టలు భవన నిర్మాణమునకై శ్రీ గొందేశి అప్పలరెడ్డి శ్రీ సాడి బోపరాజు రెడ్డి రు. 516/ చొ॥న శ్రీ కె కె. రెడ్డి, శ్రీ సంకురు పెంటయ్యరెడ్డి శ్రీ బాకి అప్పలస్వామిరెడ్డి, శ్రీ నీలాపు సూరయ్యరెడ్డి, శ్రీమతి దారపు అప్పయ్యమ్మ, శ్రీ కొనన అప్పల స్వామిరెడ్డి, శ్రీ చుక్కా కూర్మయ్య రెడ్డిగారు రు 110/ చొ॥న విరాళములు నిమ్మటకు వాగ్దానాలు చేశారు శ్రీ చింతా సుబ్బారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

బస్తర్ మాజీ మహారాజా విచారణ

జబల్పూర్, మార్చి 31

బస్తర్ మాజీ మహారాజా ప్రవీణ చంద్ర భంజదేవ్ నిర్బంధం సమస్యను పరిశీలించడానికి మధ్య ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సలహా సంఘం 8 రోజుల పరిశీలన అనంతరం విచారణను వాయిదా వేసింది ఈ విచారణ సందర్భంలో ఇక్కడకు తీసుకొని రాబడ్డ ప్రవీణ చంద్ర భంజదేవ్‌ను అధికారులు తిరిగి నర్సింగ్ ఘర్ జైలుకు తీసుకొని వెళ్ళారు.

ఒరిస్సాలో శాసన నిర్మాణాధికారం

రాష్ట్రపతి పరంచేసే బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 31

ఒరిస్సా రాష్ట్రంలో శాసన నిర్మాణాధికారాన్ని రాష్ట్రపతి పరంచెయ్యడానికి ఉద్దేశించిన ఒక బిల్లును రాజ్యసభ, అత్యవసర సమావేశం ముగియడానికి ముందు, నిన్న ఆమోదించింది. ఈ చటాలనుచేసేముందు వీరైనప్పటికీ ఉభయ సభల సభ్యులతో ఏర్పడిన సలహా సంఘంతో రాష్ట్రపతి సంప్రతించాలని కూడా ఈ బిల్లులో పేర్కొనబడింది.

అస్పృశ్యతా నిర్మూలనలో అగ్రస్థానం

అహ్మదాబాద్, మార్చి 31

1960 - 61 సంవత్సరంలో అస్పృశ్యతా నిర్మూలన కృషిలో అహమదాబాద్‌జిల్లా, ధొక్కాతాలూకాలోని ఖస్రాగ్రామం అగ్రస్థానాన్ని సాధించిన, ప్రభుత్వం ప్రకటించిన 1000 రూపాయల బహుమతిని పొందించింది.

(శ్రీ సుందరయ్య పత్రికాగోష్ఠి

1వ పేజి తరువాయి

తగాదాలలో ఉన్న భూమికలో ఈ సమావేశాలు జరిగాయనీ, అసంతృప్త కాంగ్రెసువాదులు మంత్రివర్గ పక్షీయులపై దాఖలుచేసిన ఆరోపణల వల్ల దైవందిన పరిపాలనా వ్యవహారాలలో మంత్రివర్గీయులు జోక్యం చేసుకుంటున్నారనడానికి ప్రబల నిదర్శనాలనీ ఆయన అన్నారు.

మంత్రులకు వ్యతిరేకంగా కోర్టు తీర్పులు

రవాణా, సహకార శాఖలలో జరిగిన వ్యవహారాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల మంత్రివర్గం బలం బాగా క్షీణించింది, హైకోర్టు ఉత్తరువు తరువాత కూడా, రవాణా మంత్రి రాజీనామాను అంగీకరించడానికి ముఖ్యమంత్రి చెనుకాడటం ప్రజాస్వామ్య సంప్రదాయాలలో అత్యంత అనారోగ్య కరమైన సంప్రదాయానికి నాకంది అయింది.

ఎవరో ఒకరిద్దరు మంత్రులు రాజీనామా చేయాలనికాక, మా పార్టీ మొత్తం మంత్రివర్గం వాజీనామా చేయాలని అభ్యర్థిస్తుంది చాలా మంది మంత్రులపై వారిలో వారు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకున్నందువల్ల ప్రజలకు మంత్రివర్గంపై విశ్వాసం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడ్డది. ప్రజలకు ఇప్పుడు ఏ మంత్రీ నిజాయితీలోనూ విశ్వాసం లేదు

చర్చల సందర్భంలో ఉభయ వర్గాలకు చెందిన కాంగ్రెసు శాసన సభ్యులు మంత్రుల చర్యలను తూర్పారబట్టారు. కాంగ్రెసు మంత్రి వర్గం ఎంత అధఃపతనం చెందిందో ఇందువల్ల స్పష్టమైంది.

"ప్రజా వ్యతిరేకచర్యలు"

చర్చలసందర్భంలో అనేక ప్రజా వ్యతిరేక చర్యలు, ప్రజా వ్యతిరేక ప్రకటనలు వెలుగులోకి వచ్చాయి ఉదాహరణకు సంవత్సరం లోపల బంజరు భూముల పంపకాన్ని పూర్తి చేస్తామని ప్రభుత్వమే చేసిన నిర్ణయాన్ని తాము పాటించక పోవడం, కాంగ్రెసుకు విధేయులుగా ఉన్నవారి రాజకీయ బాధితులు అని 'రాజకీయ బాధితులు' అన్న పదానికి చేసిన వింత వ్యాఖ్యానం మొదలైనవికొన్ని. ఈ వ్యాఖ్యానికి కాంగ్రెసుకు విధేయులు అన్నమాటకు అధికారంలో ఉన్న కాంగ్రెసుమురాకు విధేయులు అన్న అరం వస్తున్నది.

రాష్ట్రంలో మద్యనిషేధం పెడుతూపో పరిశ్రమలను స్థాపించడానికి కంబాస్సు ఒప్పించటంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని, ఎన్ జి ఓ ల ఉద్యోగాయుల వేతనాలలో ఉన్న అసమస్థాలను తొలగించడంలోను, జీతంలో కరువుబత్యాన్ని కలపడంలోను, జీవన ప్రమాణ సూచితో కరువుభత్యాన్ని సమన్వయంచేయడంలోను ప్రభుత్వోద్యోగులందరికి గృహ సౌకర్యాలు కలిగించడంలోను, అసుపత్రులలో అవినీతిని, లంచగొండితనాన్ని రూపుమాపడానికి స్వల్పకాలిక వైద్యశిక్షణను ప్రవేశపెట్టడంలోను ప్రభుత్వ వైఫల్యాన్ని ఈసమావేశాలలో ప్రతిపక్షం ప్రజలదృష్టికి తెచ్చింది.

వైద్యశాఖ అసమర్థత

అనేక నెపాలను చూపించి పోలియో నిరోధ వాక్సినేషన్లను పొందటంలో ప్రభుత్వ వైద్యశాఖ వైఫల్యాన్ని కూడా తమపార్టి ఈ సమావేశాలలో పేర్కొంటుందని శ్రీ సుందరయ్య ప్రకటించారు

సచివాలయ భవనాలకు సమీపంలో వ్యాజ్యాలలో ఉన్న భూమిపై లముపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపుజీ ఇల్లు కట్టుకొన్న విషయంకూడా ఈ సందర్భంలో పరిశీలనార్హమే. నిన్న ఈ విషయమై ఆయన చేసిన పత్రికా ప్రకటనవల్ల శ్రీ కొండా లక్ష్మణ్ పరిస్థితి మరిదిగజారిందెగాని మెరుగు పడలేదు. పూర్వ హైదరాబాదు ప్రభుత్వం ఈ భూమిని సేకరించడం ఎందుకు విరమించిందో తెలియకుండా ఉంది ఇప్పుడున్న సచివాలయం ప్రక్కనే మాతర సచివాలయ భవనాలను నిర్మించాలనీ, హైకోర్టు ఒకవేళ శ్రీ లక్ష్మణ్‌కు అనుకూలంగా తీర్పు చెప్పినప్పటికీ ఆ స్థలాన్ని ప్రభుత్వం సేకరించాలనీ మా పార్టీ కోరుతున్నది

మత సంస్థలపై నిషేధం సమస్య

—:(0):—

తీవ్రంగా పరిశీలించడం అవసరమని ప్రధాని శ్రీ నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, మార్చి 31

కుల, మత సంస్థలను నిషేధించాలన్న విషయంలో తొందరపాటు తగదనీ, తీవ్ర పరిశీలన జరిపిన అనంతరమే ఏ చర్యనైనా తీసుకొనాలనీ ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో అన్నట్టు తెలుస్తున్నది ఈ విషయంపై పార్టీ సుమారు 2 గంటల పాటు చర్చ జరిపింది.

ఈ సంస్థలను నిషేధించాలన్న ప్రతిపాదనపట్ల పలువురు సభ్యులు సుముఖత వెల్లడించినట్టు తెలుస్తున్నది.

ఈ సమస్యను న్యాయశాస్త్ర దృష్ట్యా పరిశీలించడం అవసరమైనా కేవలం నిషేధంవల్ల కులతత్వ పోకడలను పారద్రోలడం సాధ్యంకాదని, దీనికి ఇతర మార్గాలను కూడా అవలంబించాలనీ ప్రధాని అన్నారట కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలలోకృషి చేసి ఈ చెడును రూపుమాపడానికి కృషి చేయాలని ఆయన సలహా నిచ్చారు

ఈ వారా రంభంలో కాంగ్రెసు పార్టీ కార్యవర్గం ఈ విషయాన్ని చర్చించి, ఈ సమస్యను పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉప సంఘం ఏప్రిల్ 25 తేదీని సమావేశం కాగలదనీ, ఏప్రిల్ 7 వ తేదిని నివేదిక సమర్పించగలదనీ తెలుస్తున్నది

మద్యనిషేధ శాఖ సిబ్బంది సమావేశం

హైదరాబాదు, మార్చి 30

ఆంధ్ర ప్రాంతంలోని మద్యపాన నిషేధ శాఖలోని గజిటెడ్ ఉద్యోగుల ప్రథమ సమావేశం ఈ నెల 25, 26 తేదీలలో ఇక్కడ జరిగింది

రాష్ట్ర మద్యపాన నిషేధ శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మద్యపాన నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలుపఱచి, మద్యపానం వలన కలుగు హానిని గురించి ప్రజలలో బహుళ ప్రచారం చేసి, వారి సహకారాన్ని పొంది మద్యపానాన్ని అరికట్టేందుకు ప్రయత్నించ వలసిందిగా ఈ శాఖలో పనిచేస్తున్న అధికారులను కోరారు

మద్యపాన నిషేధ చట్టం వల్ల జీవనోపాధిని పోగొట్టుకున్న గీత పని వారలకు జీవనోపాధి సౌకర్యాలు కల్పించేందుకు కొన్ని పథకాలను రూపొందించ వలసిందిగా కూడా మంత్రి వారిని కోరారు.

మద్యపాన నిషేధశాఖ కమిషనుశ్రీ కె ఎన్ అనంతరామన్ ప్రసంగిస్తూ మద్యపాన నిషేధంలో శ్రీరామకృష్ణ మఠంలాంటి స్వచ్ఛందసంస్థల సాయం అవసరమని అన్నారు.

రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ కె. ఎమ్ ఉన్నిత్తన్, శ్రీ ఎస్ ఎ అయ్యంగార్, సహకార సంఘాల సహాయ రిజిస్ట్రారు శ్రీ పి. వి. చలపతి మొదలగువారు కూడా ఈ సమావేశ చర్చలలో పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా యాదవ సంఘం

నల్లగొండ, మార్చి 31

ఈ మధ్య నల్లగొండలో జిల్లా యాదవుల సమావేశం, ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బాదినేడి సత్యనారాయణ (గుంటూరు) అధ్యక్షతన జరిగింది సమావేశానికి శ్రీయుతులు ఎస్ ఆర్. సత్యనారాయణ, బి వెంకటనారాయణ (వరంగలు), జంగ అమరయ్య వంసాని వెంకటయ్య, మారం ధర్మయ్య ఎస్ శంబయ్య (కరీంనగరం) తాడిబోయిన పున్నయ్య (తెనాలి) పాశం వెంకటేశ్వరరావు (గుంటూరు) ఎ. గుండయ్య (అదిలాబాదు), చిటిబోయిన వీరప్ప, జి గండయ్య, గిరి బాశయ్య, యం. శంకరయ్య కె మలేశం (హైదరాబాదు) ప్రభృతులతోబాటు వివిధ తాలుకాల నుండి అనేక సంఖ్యలో యాదవులు హాజరైనారు.

పాల సహకార సంఘాలు, ఉన్ని సహకార సంఘాలు, గొర్రె మేకల వ్యాపారానికి కూడ సహకార సంఘాలు స్థాపించుకొని యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని "బంచరాయి" భూములు 10 శాతం కంటె తక్కువ ఉన్న గ్రామస్థులు ఈ విషయాన్ని సంఘం ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవాలని, బాలబాలికలను చదివించుకోవాలని ఉపన్యాసకులు అభిప్రాయ పడ్డారు

"గొల్ల" అనేశబ్దానికి బదులుగా 'యాదవ' అనే శబ్దాన్ని ప్రయోగించాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును పాటించకుండా ఆకాశవాణి కేంద్రం వారు, 'గొల్లవేషాలు' ధరించే తదితర కళాకారులు యాదవ జాతిని న్యూనత పరుస్తున్నందుకు సమావేశం తమ అసంతృప్తిని ప్రకటించింది.

నల్లగొండ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం శాఖలను ఈ దిగువ కార్యవర్గంతో స్థాపించారు

అధ్యక్షులు శ్రీ మల్లమన్నయ్య. ఉపాధ్యక్షులు శ్రీ యుతులు ఎర్రసాని సత్తయ్య, గడ్డం వీరయ్య కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు, సహాయకార్యదర్శి శ్రీ జెట్టి పర్వతాలు, కోశాధికారి శ్రీ అల్లె పిచ్చయ్య, మరో 13 గురు కార్యవర్గ సభ్యులు.

అంతకు ముందు దేశీయ వ్యవహారాల మంత్రి పండిత గోవిందవల్లభ, పంత్ మృతికి సంతాప తీర్మానం చేశారు

జంట నగరాల హోటలు కార్మికుల మహాసభ

హైదరాబాదు, మార్చి 31

హైదరాబాదుహోటల్ కామ్‌గార్ యూనియన్‌ను, సికిందరాబాదు నగర హోటలు కార్మిక సంఘాన్ని ఏకీకృతం చేయడానికి ఏర్పాటైన సారథ్య సంఘంవారు ఏప్రిల్ ఆఖరు వారంలో జంట నగరాల హోటలు కార్మికుల మహాసభ జరపాలని నిశ్చయించారు.

జంటనగరాలలోఉన్న హోటలు కార్మికులందరూ, తామే సంఘానికి సభ్యులైనా, అధికసంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని వీరు విజ్ఞప్తి చేస్తున్నారు.

దక్షిణాఫ్రికా కార్మిక సంస్థపై నిషేధం

కేపటౌన్, మార్చి 30

కమ్యూనిజం నిరోధచట్టం క్రింద దక్షిణాఫ్రికా ట్రేడ్‌యూనియన్ల కాంగ్రెస్‌ను 3నెలలపాటునిషేధించినట్టు దక్షిణాఫ్రికా న్యాయశాఖా మంత్రి ఎరాస్మస్ నేడిక్కడ వెల్లడించారు ఈ నిషేధం ఫలితంగా యీ వారాంతంలో జరుగవలసిన ఆ కాంగ్రెస్ వార్షిక మహాసభలనుర్దుచేయవలసి వచ్చినది.

కమ్యూనిస్టు మహా సభలకు విదేశ ప్రతినిధి వర్గాలు

విజయవాడ, మార్చి 30

విజయవాడలో జరిగే అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసుకు ఆస్ట్రేలియా, ఉత్తర కొరియాల నుంచి సౌహార్ద్ర ప్రతినిధి వర్గాలు రానున్నాయి అనుమతి పత్రాల కోసం మరికొన్ని విదేశీ సౌహార్ద్ర ప్రతినిధి వర్గాలు ఎదురు చూస్తున్నాయని గూడా ఆహ్వాన సంఘానికి అఖిల భారత కమ్యూనిస్టీ పార్టీ తెల్పింది

సహకారోద్యమంపై పుస్తకాలకు బహుమతులు

గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 31

సహకారోద్యమంపై పుస్తకాల పోటీకి పుస్తకాలు పంపుకునేందుకు ఆఖరుతేదిని 1961 మార్చి 31 నుంచి 1961 జూన్ 30 వరకూ పొడిగించారు గ్రంథకర్తలవద్దనుంచి అందిన అభ్యర్థనలను పురస్కరించుకుని ఈ నిర్ణయం చేయబడింది.

కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ నిరుడు నవంబరులో యీ పోటీని ప్రకటించింది.

ఈపోటీలో పాల్గొనదలచిన గ్రంథకర్తలు యీపోటీ వివరాలనూ, నియమావళినీ, "సెక్షన్ ఆఫీసరు (సహకార రంగంలో శిక్షణ) కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ, సహకార శాఖ, రూమ్ నెం 465-ఎ, కృషిభవన్, న్యూఢిల్లీ" అన్న చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చును

స్థానిక సంస్థలకు ఎక్కువ అధికారాలు

ముఖ్య మంత్రి సూచన

హైదరాబాద్, మార్చి 31

స్థానిక సంస్థలు పటిష్ఠంగా పని చేసేందుకు వీలుగా వాటికి ఎక్కువ అధికారాలను ఇవ్వటానికి ప్రభుత్వం సంకల్పించిందని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్నిక్కడ అన్నారు స్థానిక సంస్థల సమావేశాన్ని ప్రారంభిస్తూ, జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు ఆర్థిక స్తోమత అవసరమని, అందుకై గ్రామాలలో వస్తువు వసూలు చేసి అధికారాన్ని పంచాయతీలకు అప్పజెప్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని ముఖ్య మంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థల ప్రతినిధులు, శాసన సభ్యులు, ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ వీరభద్రరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ముఖ్య మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రంలోని పంచాయతీ రాజ్య పరిపాలనను దేశంవేయి కళ్ళతో పరిశీలిస్తున్నదనీ ఈ పథకాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ రాజ్యం పట్ల ప్రజలలో భావ చైతన్యాన్ని రేకెత్తించేందుకే ఈ సమావేశం ఉద్దేశించిందని సమావేశ అధ్యక్షులన్నారు. స్థానిక సంస్థల ప్రతినిధు లందరు పార్టీ విభేదాలను విస్మరించి, నిర్మాణాత్మక కృషి చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

అభ్యాస సంఘాధ్యక్షులు శ్రీ బసవమానయ్య ముఖ్య మంత్రికి, ప్రతినిధులకు స్వాగతం చెబుతు స్థానిక సంస్థల చట్టాలలోని లోపాలను సవరించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

విదర్భపట్వారీల వేతనం పెంపు

నాగపూర్, మార్చి 31

ఏప్రియల్ 1వ తేది నుంచి నాగ విదర్భ ప్రాంతంలోని పట్వారీల వేతనాలు పెంచడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిరయించింది.

పట్వారీల వేతనం ఆతేది నుంచి రు 40-2-60 స్కేలులో ఉంటుంది ఈ కొత్త వేతనాల వల్ల ఐదు వేల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

లండన్, మార్చి 31

లండన్ శివార్లలో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు నివసించిన యింటి వద్ద ఒక "స్మృతి ఫలకాన్ని" నెలకొల్పడానికి లండన్ కౌంటి కౌన్సిల్ నిన్న నిర్ణయించింది.

ఆకాశవాణి

ఆదివారం ఏప్రిల్, 2

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ॥ 6-30 సుప్రభాత. 6-40 భక్తి రంజని, 7 00 తెలుగులో వార్తలు, 7-15 అమరవాణి (సంస్కృత కార్యక్రమం) 7-30లోవిందరావ్‌దంతాలే: ఖయాల్ రామ్‌కలీ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8 15 హిందీలో వార్తలు, 8-30ఇండియన్ మార్చుట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8 45 పిల్లలకు పాటలు, 9-00 'బచ్చోంకేలియే' (పిల్లలకు), 9-30 ఈస్టర్ కార్యక్రమం, 10-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 చిత్రజగత్*, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, 2-00ప్రొదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉరూలో వార్తలు, 2-20 బాలవినోదం (పిల్లల కార్యక్రమము), 3-00 వరవిక్రయం (నాటిక విజయవాడనుండిరిలే), 4-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6 15 నగరవాణి కార్మికనార్ చారస్తా సంగీత రూపకము, రచన దేవులపల్లి కృష్ణశాస్త్రి, 7-00తెలుగులో వార్తలు, 7 15 కన్నడ శ్రోతలకు లలిత్ సంగీత్, 7-30 నాటిక (ఉర్దు) 8-00 చిత్రసీమ, 8-30 గోవిందరావు దంతాలే ఖయాల్ జిజైవంతీ 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దులో వార్తలు, 9 30 మీటర్స్ ఆఫ్ మోమెంట్ (ఢిల్లీ నుండి రిలే), 9-45 ఈస్టర్ సండే ప్రసంగము, 9-55 విరామ సంగీతం, 10-00 గోవిందరావు దంతాలే, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ఉ॥ (49 02

శాసన పరిషత్తుపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

:(o):

చర్చల సమయంలో కనీసం ఒకమంత్రి కూడాహాజరు కావటంలేదనివిమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 30

శాసన పరిషత్తుపట ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నేటి శాసన పరిషత్తు సమావేశంలో పలువురు సభ్యులు విమర్శించారు ఈ ఎగువ సభను రద్దుచేయటమే ఉచితమని కొందరు సభ్యులు సూచించారు.

అంధ్ర ప్రదేశ్ నిధుల వినియోగపు బిల్లును నేడు శాసన పరిషత్తు చర్చించి, సభను నిరవధికంగా వాయిదా వేశారు.

ప్రభుత్వ శాఖల పరిపాలనా నివేదికలను సభ్యులు చర్చించేందుకు కూడా అవకాశం ఇవ్వటం లేదనికాంగ్రెస్ సభ్యుడు శ్రీరఘోత్తం రెడ్డి ఆరోపించారు. సభ్యులువేసే ప్రశ్నలను ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా చూస్తున్నది. వాటికి సమాధాన లివ్వటంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నదని వారన్నారు

దిగువ సభ సభ్యులు మాదిరిగాను ప్రభుత్వోద్యోగుల మాదిరిగాను, శాసనపరిషత్తు సభ్యులకు సంవత్సరంలో 12 నెలలకు జీతాలిచ్చినా, వారు ఏడాదిలో 40 రోజులు మాత్రమే పని చేస్తున్నారు. ప్రభుత్వం తమ పట్ల విశ్వాసాన్ని కనబరిస్తే ఇంకా ఎక్కువగా పనిచేయటానికి సిద్ధమేనని సభ్యుడు అన్నారు. అనేక ముఖ్య సమస్యలను పరిషత్తులో చర్చించటమే లేదన్నారు.

మంత్రుల గైరుహాజరు

శ్రీ రఘోత్తమరెడ్డి సూచనను శ్రీ వి పి. రాఘవాచారి (స్వతంత్ర) బలపరుస్తూ, శాసన పరిషత్తు నిష్ప్రయోజనమని ప్రభుత్వం భావించే పక్షంలో దీనిని రద్దు చేయటమే ఉచితమన్నారు. సభలో చర్చ జరిగేటప్పుడు ఒక మంత్రి కూడా హాజరుకాకపోవటాన్ని ఆయన విమర్శించారు.

సభ్యుల విమర్శలకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ ప్రభుత్వం సభ్యుల మంచి సలహాలను ఎల్లప్పుడూ గౌరవిస్తూనే ఉన్నదన్నారు. సభ్యులు సమస్యల పట్ల యదార్థదృష్టి కలిగి ఉండాలన్నారు. ఎగువసభ ఆవశ్యకతపై అభిప్రాయ భేదమే లేదన్నారు. ఈ సభా, దీని సలహాలు చాలా అవసరమన్నారు.

పారిశ్రామిక కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కార్యక్రమాన్ని ప్రస్తావించి, కేంద్రం దక్షిణ మండలికి కేటాయించిన భారీవిద్యుత్ కేంద్రం యీ రాష్ట్రంలో నెలకొల్పబడుతుందన్నారు. దీనికి తోడు విశాఖ పట్టణం ఎరువుల ఫ్యాక్టరీ కూడా నెలకొల్పబడుతుందన్నారు.

మరో ఎరువుల ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగములో నెలకొల్ప బడుతుంది.

ప్రభుత్వ పరిపాలనలో ఉన్న లంచగొండితనాన్ని అవినీతిని ప్రస్తావించి ప్రజలలో నైతిక స్థాయి పెంపొందితేనేగాని, అవినీతిని నిర్మూలించటం సాధ్యంగాదన్నారు ప్రభుత్వంతనకుసాధ్యమైన అన్నిచర్యలను తీసుకొంటున్న దనీ అధికార కేంద్రకరణ ఇందులో ఒక మార్గమని అన్నారు

అంతకు పూర్వం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ, పంచాయితీ, పరిషత్తుసాయిలలో అఖిల పక్ష సంఘాలను నెలకొల్ప పరిపాలనానా సౌష్టవాన్ని పెంపొందించాలని సూచించారు ప్రభుత్వ పక్షంలోని వర్గ కలహాలే పరిపాలనలో నైతిక పతనానికి కారణమన్నారు.

శ్రీ వై. యస్ రావు (కాంగ్రెస్) మాటాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల పెంపుకై మాజీమంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి చేసిన కృషిని ప్రశంసించారు దురదృష్ట వశాత్తు ఆయన పదవినుంచి విరమించిన తరువాత, యీ రంగంలో సరియైన కృషి జరగలేదన్నారు.

అధికార వికేంద్రీకరణ పథకం వల్ల తీరని అనర్థం వాటిలినదని, రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయనీ ప్రతిగ్రామంలోను పోలీసువాళ్ళ మామూళ్ళు పెరిగాయని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి బాపనయ్య విమర్శించారు

ఉదయం సమావేశంలో కనీస వేతనాల బిల్లును సభ ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తి పశువుల సంత బిల్లు 1961 ను సంయుక్త పరిశీలకసంఘానికి పంపాలని తీర్మానించారు.

సంయుక్త పరిశీలన సంఘంలో శాసన పరిషత్తునుంచి, శ్రీయుతులు పాండురంగారెడ్డి, వెంకట నరసింహాచార్యులు, వై. యస్ రావు, కొల్లా వెంకయ్య, బి. సుబ్బారెడ్డి గార్లను సభ్యులుగా నియమించారు.

చర్చకుసమాధానమిస్తూ,వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పొగాకు ఉత్పత్తిదార్లంగాసంఘాలు ఏర్పరచుకొని, విదేశీ పొగాకు సంస్థలను ఎదుర్కోవాలని సూచించారు. ఇలాంటిసంఘాలకు ప్రభుత్వం సహాయపడుతుందన్నారు.

8 కోట్ల రుణం ఇవ్వటానికి హంగరీ సంసిద్ధత

ఉపప్రధాని ఆహ్వాన ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 30

భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి ఎనిమిదికోట్ల రూపాయలను ఋణంగాఇవ్వటానికి హంగరీ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, హంగరీ ఉపప్రధాని, శ్రీఅంటల్ఆహ్వా నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

రెండున్నర శాతంవడ్డీతో ఇస్తున్న ఈ ఋణాన్ని భారతదేశం, ధన రూపంలోగాని, ఎనిమిది తొమ్మిది సంవత్సరాలలో చెల్లించ వచ్చునని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగంలో గాని, ప్రయివేటురంగంలోగాని, అల్యూమినియం ట్యూబు. గ్లాను పిండి మరలు మొదలగు పరిశ్రమలను భారతదేశ సాయంతో నెలకొల్పేందుకు హంగరీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ విషయమై కేంద్ర మంత్రులు శ్రీ లాల్‌బహదూరుశాస్త్రి శ్రీ నిత్యానందకానుంగో. శ్రీ మనూబాయ్‌షాలతో సంప్రదించాననికూడా శ్రీఆహ్వా చెల్లడించారు.

ప్రపంచదృష్టిలో నవ్వులపాలైన కమ్యూనిస్టుపార్టీ

:(o):

ధనాపేక్ష, హోదాపట్ల అభిమానం, లైంగిక వ్యవహారాలలో అవినీతి

(రాజకీయ విలేకరి)

న్యూఢిల్లీ, మార్చి 30

1958 లో జరిగిన అమృత్‌సర్ పార్టి సమావేశం తరువాత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం క్రమేణ పడిపోనారంభించింది సాధారణ జీవితాన్ని కొనసాగించే ధోరణికి పార్టీ స్వస్తి చెప్పి, విలాస జీవితానికి అలవాటు పడిపోయింది డబ్బు విషయంలోను, లైంగిక విషయాలలోను, హోదా విషయాలలోను సభ్యులకు విలాస జీవితం అలవడింది.

కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ యం యస్ నంబూద్రిపాద్ యీ పరిశీలనలు చేసినట్లు మాజీ కమ్యూనిసు సభ్యులతో కూడిన జాతీయ మార్క్సిస్టు సంఘం వారు ప్రకటించిన శ్వేత పత్రంలో పేర్కొన్నారు

శ్రీ నంబూద్రిపాద్, జాతీయ మండలి సభ్యుల నిమిత్తం ప్రచురించిన రెండవ పత్రంలో పార్టీ సభ్యత్వం తగ్గిపోవటమే కాకుండా, పార్టీ సభ్యులుగా నామ మాత్రంగా ఉన్నవారిలో కూడా ఎగం మంది పనిచేయటం లేదని అన్నట్లు యీ శ్వేత పత్రంలో ప్రచురించారు పంజాబును ఈ సందర్భంలో నంబూద్రిపాద్ ఉదాహరణగా పేర్కొన్నారు అమృత్‌సర్‌లో పార్టీ సభ్యత్వం 2 లక్షలున్నదన్నారు.

పార్టీ సభ్యులలో స్వార్థం బాగా పెరిగి పోయిందని నంబూద్రిపాద్ ఆ పత్రంలో ఉదహరించారు పార్లమెంటుకు, శాసన సభలకు, పంచాయతీలకు పార్టీ అభ్యర్థిత్వం సంపాదించడానికి సభ్యులు తాపత్రయపడుతున్నారు యంత్రాలు సమ్మతున్నారు ప్రజల డబ్బును ఖర్చుచేయటంలోను, పార్టీ నిధులను వెచ్చించటంలోను నీతి తప్పి సంచరిస్తున్నారు. లైంగిక విషయాలలోను, ప్రాగుడులోను నీతి తప్పి వ్యవహరిస్తున్నారు అని ఆ పత్రంలో నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదంపై కమ్యూనిసు పార్టి ప్రత్యరులు పార్టీని విమర్శించి నప్పుడు, పార్టీ క్రింది నుంచి పైదాకా ఊగిపోయింది ఇలాంటి విషమ పరిస్థితి పార్టీలో ఎన్నడూ ఏర్పడలేదు. ఇదొక కొత్త పరిస్థితి అన్నారు నంబూద్రిపాద్ పార్టి ప్రముఖ నాయకులు సాధారణ నైతిక సూత్రాలను కూడా ధిక్కరించారు దీని ఫలితంగా పార్టీ నవ్వుల పాలైంది అన్నారు

విజయవాడలో జరుగబోయే సమావేశంలో యీ పత్రాలను పరిశీలించాలని నంబూద్రిపాద్ ఉదేశం. పిటిని మూడు విభాగాలు చేశారు ఒకటి వ్యవస్థీకరణకు సంబంధించింది. రెండవది రాజకీయం మూడవది నిబంధనావళికి సంబంధించినది.

వ్యవస్థీకరణకు సంబంధించిన అంశాలనుంచీ పై పరిశీలన జరిగింది.

జిల్లాపరిషత్తులు, పంచాయతీలలో శాసన సభ్యులు ఉండరాదు

:(o):

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ డే సూచన

హైదరాబాదు, మార్చి 30

జిల్లా పరిషత్తులలోనూ, పంచాయతీ సమితులలోనూ శాసన సభ్యులు పదవులను పంచుకోరాదని కేంద్రసమాజాభివృద్ధి మంత్రి ఎస్. కె. డే నేడు సూచించారు. ఈ ఆచారం తమతమ ప్రాంతాలలోని అభివృద్ధి కార్యక్రమాలలో ఆసక్తిచూపాలనె అభిరుచిని సానికులలో నిర్మూలించి, ప్రజాస్వామ్య వికేంద్రికరణ లక్ష్యానికి భంగం కలిగిస్తుందని ఆయన అన్నారు.

శ్రీ డే 5 రోజులపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి, ఈ సంసలు పని చేస్తున్న తీరు, పంచాయతీ రాజ్యవివిధ విభాగాల మధ్య సమన్వయం సాధించే మార్గాలను గురించి పరిశీలించారు

ఈ వేళ ఉదయం సచివాలయ భవనంలో జరిగిన జిల్లా పరిషత్తు అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు

పంచాయితీ రాజ్యప్రయోగం, ఈ సంస్థలు 17 నల్లపాటు గడించిన అనుభవంవల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయి వివిధ రంగాలకుఅధికారాలనుధారదత్తచేసేప్పుడు, సక్రమంగా వినియోగం అయ్యేట్టు చూసేప్పుడు అత్యంత శ్రద్ధవహించాలి

జిల్లా అధికారులు పనిచేస్తున్న విధంగా సంతృప్తికరంగా లేదు త్వరలోనే ఈ విధానాన్ని తగువిధంగా సంస్కరించకపోతే పంచాయితీరాజ్యం పునాదికే భంగం వాటిల్లవచ్చు. ఈ అధికారులు తదితర సాంకేతిక అధికారులు ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేయాలి. తమ తమప్రాంతాల్లో వారు చేపట్టి పూర్తిచేసిన అభివృద్ధి పథకాలను గురించి ఎప్పటికప్పుడు వీరు నివేదికలు సమర్పిస్తూ ఉండాలి పంచాయితీ సమితులు పంచాయితులు తీసుకునే చర్యలను, బాధ్యతలను వారికి వివరించాలి. వారికి ప్రజాస్వామ్య చైతన్యం కలిగించడంలో రాజకీయ పార్టీలు ప్రదాన పాత్రవహించాలి శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితుల పదవులకు ఆశించరాదు ఒకసారి ఒక నాయకుడు శాసన సభకు ఎన్నిక కాగానే అతని దృష్టి నిర్మాణక వర్గం పరిధులను అధిగమించి, రాష్ట్ర, జాతీయ ప్రయోజనాలపై సారించాలి. అటువంటి వ్యక్తి జిల్లా పరిషత్తుకో పంచాయతీ సమితికో అధ్యక్షుడై కూచుంటే అతని దృష్టి తన ప్రాంతానికో జిల్లాకో సంకుచితమై పోగల ప్రమాదం ఉన్నది ఇందువల్ల అయిన స్థానికసమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి శాసనసభ్యుడుగా తనవిధిని సక్రమంగాను, న్యాయసమ్మతంగాను నిర్వహించడం సాధ్యపడదు తమ ప్రాంతంలో రాజకీయరంగంలో శాసనసభ్యులు పెద్దమనుషులుగా వ్యవహరించాలి స్థానిక నాయకత్వానికి సలహాలిచ్చి వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకురావాలి ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలించి, తనువిధంగా శాసనాన్ని సవరిస్తుందని ఆశిస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో వృధా అయిపోతున్న మానవశక్తిని సక్రమంగా వినియోగించుకోవలసిన అవసరం ఉన్నది.

సంస్థల కార్యకలాపాలను మరింత ప్రభావ వంతం చేయడానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఈ విషయాన్ని సూక్ష్మంగా పరిశీలించగలరని ఆశిస్తున్నాను ఆంధ్ర ప్రదేశంలోను రాజస్థాన్‌లోనూ జరుగుతున్న చట్టబద్ధతకు సంబంధించిన బాధ్యతలను జిల్లా పరిషత్తులు వహించేట్టు చేయాలి నియమ నిబంధనలను అనుసరించి జిల్లా పరిషత్తుల కార్యకలాపాలకు సంబంధించిన చట్ట సామ్యతను ప్రభుత్వం కూడా ఒక కంటకని పెట్టి ఉండాలి ప్రభుత్వం విధించే క్రమశిక్షణకు జిల్లా పరిషత్తులు లోబడి ఉండాలి

స్థానిక సంసల కార్యకలాపాలలో జిల్లా పరిషత్తులు జోక్యం చేసుకుంటే సానిక ప్రతిభకు భంగం వాటిల్లుతుంది

జిల్లా పరిషత్తులకు సంబంధించి నంతవరకు వీటి ప్రధాన నిర్వహణాధికారం బాయింటు కలెక్టరుకు అప్పగించాలి ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తూ ఆయన వివిధ కార్యకలాపాలను సమన్వయం చేయాలి కలెక్టరుకు స్వేచ్ఛ ఉండాలి. మొత్తమ్మీద వీటిని పర్యవేక్షించడం తప్ప ప్రత్యక్షంగా ఆయనపై ఏలాటి బాధ్యతలు పడవేయరాదు.

ప్రజాసామ్య వికేంద్రీకరణలో రాజకీయ పార్టీలు వహించవలసిన పాత్ర ప్రధానమైంది. నూతన పరిపాలనా విధానం ద్వారా ప్రజలకు లభించిన అధికారాలను, స్వేచ్ఛలను, బాధ్యతలను వారికి వివరించాలి. వారికి ప్రజాస్వామ్య చైతన్యం కలిగించడంలో రాజకీయ పార్టీలు ప్రదాన పాత్రవహించాలి శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తులు పంచాయితీ సమితుల పదవులకు ఆశించరాదు ఒకసారి ఒక నాయకుడు శాసన సభకు ఎన్నిక కాగానే అతని దృష్టి నిర్మాణక వర్గం పరిధులను అధిగమించి, రాష్ట్ర, జాతీయ ప్రయోజనాలపై సారించాలి. అటువంటి వ్యక్తి జిల్లా పరిషత్తుకో పంచాయతీ సమితికో అధ్యక్షుడై కూచుంటే అతని దృష్టి తన ప్రాంతానికో జిల్లాకో సంకుచితమై పోగల ప్రమాదం ఉన్నది ఇందువల్ల అయిన స్థానికసమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి శాసనసభ్యుడుగా తనవిధిని సక్రమంగాను, న్యాయసమ్మతంగాను నిర్వహించడం సాధ్యపడదు తమ ప్రాంతంలో రాజకీయరంగంలో శాసనసభ్యులు పెద్దమనుషులుగా వ్యవహరించాలి స్థానిక నాయకత్వానికి సలహాలిచ్చి వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకురావాలి ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలించి, తనువిధంగా శాసనాన్ని సవరిస్తుందని ఆశిస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో వృధా అయిపోతున్న మానవశక్తిని సక్రమంగా వినియోగించుకోవలసిన అవసరం ఉన్నది.

సంస్థల కార్యకలాపాలను మరింత ప్రభావ వంతం చేయడానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఈ విషయాన్ని సూక్ష్మంగా పరిశీలించగలరని ఆశిస్తున్నాను ఆంధ్ర ప్రదేశంలోను రాజస్థాన్‌లోనూ జరుగుతున్న పంచాయితీ రాజ్య ప్రయోగాన్ని దేశమంతా వెయికళ్ళతో తిలకిస్తున్నది.

మహారాష్ట్ర, గుజరాతు రాష్ట్రాలు కూడా ఈ పద్ధతిని అమలు చేయాలని ఆశిస్తున్నాయి కనుక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మీద అధిక బాధ్యత ఉన్నది.

అంతకు ముందు శ్రీ డేకు ప్రణాళికా మంత్రి శ్రీ పిడితల రంగారెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ డే, 5 రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి, పంచాయితీ సభ్యులతోనూ, అధ్యక్షులతోనూ, ప్రజలతోనూ సంభాషించి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకం పని చేస్తున్న తీరును పరిశీలించారని ప్రణాళికా మంత్రి అన్నారు. మన రాష్ట్ర పంచాయితీ రాజ్య సభ్యుల బృందం ఒకటి ఈ మధ్యే రాజస్థాన్‌లో పర్యటించిందని ఆయన విశదం చేశారు. అక్కడ కూడా ప్రజాస్వామిక వికేంద్రీకరణం జరిగింది. జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల అధ్యక్షుల సభ ఆ బృందంవారు సమర్పించిన నివేదికను చర్చించవలసి ఉన్నదని ప్రణాళికా మంత్రి అన్నారు.

శాసన సభ్యులకు స్పీకర్ కృతజ్ఞతలు

హైదరాబాద్ మార్చి 30

రాష్ట్ర శాసనసభలో స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు బహుశా రాష్ట్ర అధ్యక్షత వహించే చివరి బడ్జెట్ సమావేశం ఇదే కావచ్చునని నిన్న అన్నారు.

చర్చలో పాల్గొన్న సభ్యులు, సభానాయకుడు శ్రీ దామోదరం సంజీవయ్య, ప్రతిపక్షనాయకుడు శ్రీ పి సుందరయ్య మరుందాతనం ప్రదర్శించినందుకు స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి కూడా స్పీకర్‌ను ప్రతిపక్షనాయకుని సభ్యులను అభినందించారు చర్చ సందర్భంలో సభ్యులుచేసిన సూచనలను ఆయా శాఖలకు పంపగలమని ఆయన అన్నారు.

శాసన పరిషత్తులో ప్రశ్నోత్తరాలు

సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి

కె. సి. కాలువ, కనుపూరు కాలువ, జమ్ము గడ్డ పథకం, శ్రీ నీలకంఠం రాజీనామా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30

సింగరేణి బొగ్గుగనులలో బొగ్గు ఉత్పత్తినిఅధికంచేసేందుకు వచ్చే ఏడు రామగుండంలో మరో నాలుగు బొగ్గు గనులను ప్రారంభించనున్నట్లు నిన్న సాయంకాలం జరిగిన శాసన పరిషత్తు సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఇప్పటికే సింగరేణి బొగ్గుగనులు రెండు కొత్త ప్రాంతాలలో పనిచిస్తున్నాయన్నారు. ఒకటి అదిలాబాదు జిల్లాలోని మందమర్రిపద, రెండవది కరీంనగర్ జిలాలోని రామగుండం వద్ద.

సింగరేణి బొగ్గు గనుల కంపెనీకి కొత్తగూడెం, యల్లందు, బెల్లంపల్లి రామగుండం కేంద్రాలలో గనులున్నాయని శ్రీ బి. గంగారాం ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

1956 నుంచి 12 కొత్త గనులను సింగరేణి కంపెనీ ప్రారంభించింది. ఇందులో కొత్తగూడెంలో 5, బెల్లంపల్లిలో 5, రామగుండంలో 2 ఉన్నాయి

1960-61 లో యీ గనుల నుంచి 26 లక్షల టన్నులు ఉత్పత్తి అయిందనీ 1961.62లో 30 లక్షల టన్నుల దాకా పెరుగుతుందనీ అన్నారు

ఈ పథకం క్రింద రు. 935 56 లక్షలు ఖర్చవుతుందనీ, ఇందులో రు. 471 61 లక్షలు గత సెప్టెంబరు ఆఖరు వరకు ఖర్చయిందనీ అన్నారు. జనవరి నుంచి గత సెప్టెంబరు ఆఖరు వరకు కొత్తగూడెంలో రు 43 37 లక్షలు, తాండూరు, రామగుండంలలో రు 43 73 లక్షలు, ఎల్లందులో రు 5 71 లక్షలు ఖర్చయిందన్నారు మిగిలిన మొత్తాన్ని రాబోయే రెండేండ్లలో ఖర్చుచేస్తారన్నారు

భారత ప్రభుత్వ సలహాపై యీ కంపెనీ తమ అభివృద్ధి కార్యక్రమాన్ని మందకొడిగా సాగించవలసి వచ్చిందన్నారు. అంతే కాకుండా రామగుండం విద్యుత్ కేంద్రం నుంచి బెల్లంపల్లికి, రామగుండం గనులకు విద్యుత్ సరఫరా తగినంత లేకపోవడం కూడా దానికి కారణం ఇన్ని చిక్కులున్నా 1960-61 కి జరగవలసిన ఉత్పత్తి పథకం ప్రకారమే జరుగుతుందన్నారు.

కె. సి. కాలువక్రింద సాగు

కె. సి కాలువక్రింద 1,50 వేల ఎకరాల మాగాణి, 128వెల మెట్ట సాగుక్రిందికి రాగలదనిశ్రీమతి కడియాల రామనుబ్బమ్మకు పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు సమాధానమిచ్చారు.

తృతీయప్రణాళికలో కనుపూరు కాలువ పథకాన్ని చేర్చినట్లు శ్రీ బెజవాడ పాపిరెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చారు. దానిక్రింద రు. 69 59 లక్షలు ఖర్చవుతుందన్నారు.

హైదరాబాద్ సీటిపంపులవిభాగం క్రింద రు. 10 89లక్షలకుగాను బకాయిలక్రింద గతసెప్టెంబరు ఆఖరు వరకు రు. 91 280లు వసూలయిందని శ్రీ వి. పురుషోత్తం ప్రశ్నకు శ్రీ అల్లూరి సమాధానమిచ్చారు.

కర్నూలు – కడప కాలవక్రింద రు 85 19లక్షలు వెచ్చించినట్లు శ్రీ నివర్తి వెంకటనుబ్బయ్యకు సమాధానమిచ్చారు. 1961 - 62లో గా యీ పని పూర్తవుతుందనీ, సాగుక్రిందికి మొత్తము 1.79ఎకరాల ఆయకట్టు కాగలదని అన్నారు.

విశాఖపట్టణంజిల్లాలోని జఫ్రుగడ్డ పథకానికి సంబంధించిన ప్రాథమిక పరిశీలనలు పూర్తయినట్లు శ్రీ సి. వి. రమణప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈపథకానికి రు. 17 5లక్షలవుతుంది

అదిలాబాదుజిల్లాలోని పెద్దవాగు పథకాన్ని. దానికయే ఖర్చు అంచనాలను ప్రభుత్వం ఆమోదించగానే ప్రారంభిస్తామని శ్రీ గంగారాం ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

అమోనియా సల్ఫేట్

1960-61 కి రాష్ట్రం మొత్తానికి 1,57,800 టన్నుల అమోనియా సల్ఫేటు అవసరం కాగా కేంద్రం 82.500 టన్నులు మాత్రమే సరఫరా చేసిందని శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డి సమాధాన మిచ్చారు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనేకమార్లు మొత్తం కావలసిన అమోనియా సల్ఫేటును సరఫరా చేయమని కోరినట్లు చెప్పారు.

సంగీత, నృత్య కళాశాలలు

రాష్ట్రంమొత్తంలో 3సంగీత నృత్య కళాశాల లున్నాయనీ, అవి హైదరాబాదు, విజయవాడ, విశాఖ పట్నంలలో ఉన్నాయనీ, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర దేవసానం వారి కళాశాల ఒకటున్నదని శ్రీ పి శ్రీరామమూర్తి ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు సమాధాన మిచ్చారు.

తృతీయ ప్రణాళికలో హైదరాబాద్ కళాశాలను విస్తరింపచేయాలనే ప్రతిపాదన ఉన్నదన్నారు.

రాష్ట్రం మొత్తంలో 1161 మంది పిల్లల అపహరించబడినట్లు హోంమంత్రి తరఫున వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ రామమూర్తి ప్రశ్నకు సమాధాన మిచ్చారు. పిల్లల అపహరణ, భిక్షాటనం, గృహ పరిస్థితులు, నగల దొంగతనాలు, కొన్ని సందర్భాలలో ప్రేమకలాపాలు మొదలైనవి వాటికి కారణమన్నారు.

శ్రీ నీలకంఠం రాజీనామా

పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుడు శ్రీ యస్. నీలకంఠం తనకు జరిగిన అన్యాయాన్ని గురించి ప్రత్యేక కారణాలేవీ పేర్కొనకుండానే రాజీనామాను దాఖలు చేసినట్లు సుబ్బయ్య మంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ కె. వి నారాయణరెడ్డి ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఉప ప్రశ్నలకు సమాధానమిస్తూ, అయనకన్నా జూనియర్ అయిన వారిని యీ సంఘానికి అధ్యక్షులుగా చేసిన మాట వాస్తవమేనని అంగీకరించారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం పై రు. 5.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ జెరమోత్తమ రెడ్డికి సమాధానమిచ్చారు.

హైదరాబాదులో వ్యవసాయ శాఖపై సక్రమ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయటం తన అభిమతమనీ, సభ్యులిచ్చే సూచనలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందని ఉప ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

బాగ్దాద్‌లో అల్లర్లు: పలువురి మరణం

కయిరో, మార్చి 30

బాగ్దాద్ నగరంలో అల్లర్లుబయలుదేరి, పలువురు మరణించినట్లున్నూ, యీ అల్లర్లు యితరపట్టణాలకు వ్యాపిస్తున్నట్లు యిక్కడకు వార్తలందినాయి

పెట్రోలు, పండ్లు, కూరగాయల పై విధించిన అదనపు పన్నులకు నిరసనగా గత మంగళవారనుంచి ప్రదర్శనలు జరుగుతున్నాయి.

న్యూఢిల్లీ, మార్చి 31

కేంద్రబడ్జెట్‌లో విదేశాంగమంత్రిత్వశాఖకు సంబంధించిన పద్దులపై శనివారం, సోమవారం, లోక్‌సభలో చర్చ జరుగుతుందని సభాపతి శ్రీ ఆనంతశయనం అయ్యంగార్ నిన్న ప్రకటించారు.

రేపు "గుడ్‌ఫ్రైడే" అవటంవల్ల లోక్‌సభ సమావేశం కాదు.

ఇప్పుడే! పాడికి పుట్టిల్లునుండి....

అమూల్ పసిపిల్లల పాల ఆహారం

చక్కని పాల పదార్థాలకు పుట్టినిల్లయిన అమూల్ పాడి కేంద్రమునుండి వస్తోంది అమూల్ పసిపిల్లల పాల ఆహారం. మొట్టమొదటి సారిగా భారతదేశంలోని పసిపిల్లల ఆహార అవసరాలకు తగినట్లుగా ప్రత్యేకంగా యీ పాల ఆహారం తయారుచేయబడినది.

అమూల్ పసిపిల్లల పాల ఆహారం శ్రేష్ఠమైన బాజాపాలనుండి తయారుచేయబడినది. ఇనుము, విటమిన్లులతో బలమైనది మాంస కృతులు, పిండి, క్రొవ్వు పదార్థాలు మొదలగు అరి ముఖ్యమైన వాటితో కూడిన సంపూర్ణ ఆహారం. శ్రేష్ఠమైనది, రుచిగలది, స్వచ్ఛమైనది - అమూల్ పాల ఆహారం మీ బిడ్డలకు బలాన్ని చేకూర్చి, సద్రువను కలిగిస్తుంది. శరీరాన్ని దృఢపరచి, బిడ్డ బరువును ఎక్కువ చేస్తుంది. ఎముకలను పుష్టికరంగా పెంచి, వెన్నుపూసకు బలాన్నిచ్చి, పరిశుభ్రమైన శ్వాసను పెంచుతుంది.

నాలుగు పిల్లలకు 18 మాసాల పాటు అమూల్ పాల ఆహారాన్నిచ్చి పరీక్షించారు. పరిశాలు—తల్లిపాలకు మారుగా యిచ్చుటకు యిది అన్నివిధాలా తగినదని తేలింది. భారత ప్రమాణాల సంస్థచే అనుమతించబడిందికూడా. నీలము, తెలుపురంగులలో ఆకర్షణీయమైన అమూల్ డబ్బాలో 500 గ్రాముల (పౌను కంటె 10 శాతం ఎక్కువ) చేయి తగలని అమూల్ పాల ఆహారం వుంటుంది.

ఎప్పటికైన బాజాగా వుంచుటకై దీనిని నత్రజనిలో నీలు చేసిరి. అమూల్ యంత్రాగారములో ఆధునికమైన స్టెయిన్‌లెస్ స్టీలు పరికరాలు అమర్చబడ్డాయి. పూర్తిగా ఎయిర్ కండిషన్ చేయబడి, ఫిల్టరుచేసిన గాలి సచ్చుటకు ఏర్పాట్లు చేయబడినవి.

మీ బిడ్డకు మొదలు పెట్టండి అమూల్ పాల ఆహారము—జీవిత ప్రారంభంలో ఆత్యుద్భుతమైనది.

ఉత్పత్తిదారులు: ఖైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్
భారతదేశంలో ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్

అమూల్ పాల ఆహారం సూత్రము, ఉత్పత్తిపద్ధతి సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి 5 సంవత్సరాల పరిశోధనా ఫలితము.

హైదరాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరు, మద్రాసు నగరాలలో ఇప్పుడు సమృద్ధిగా దొరుకు చున్నది.

మీ బిడ్డకొక ప్రత్యేకతవుంది...అలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం

ASP/ABF.3 TM

పంచాంగం

శనివారం

1 ఏప్రిల్, 1961

శ్రీ భవసంవత్సర చైత్ర శుద్ధ పౌర్ణమి పగలు 11-17వరకు, హస్త రాత్రి 9-23వరకు, శివవర్జ్యం ఉదయం 6-41వరకు, పునఃవర్జ్యం తెల్లవారు జామున 5 37మొదలు

వ్యాపారస్థులకు:- వెండి బంగారాలు నిలకడ, ప్రత్తినూలు తేజీ నూనెదినుసులు మార్పులుండవు చింతపండు బెల్లం, పసుపు మిర్చి వగైరా నిలకడ. ధాన్యాలు అపరాలు సామాన్యంగా ఉండును

రైతులకు:- నిత్యకృత్య వ్యవసాయపు పనులకుమాత్రం మంచిది

మంచిపెడలు - దైవికకార్యాలకు అధికార దర్శనముచేయుటకు సంప్రదాజకీయాలకు, అనుకూలము సిరాస్తి వ్యవహారాలకు సాక్షిసంతకాలు చేయుటకు, డబ్బు లావాదేవీలకు ప్రతికూలము మోసగింపబడుసూచనలున్నవి

అదృష్టసంఖ్యలు: 9 7-8

ఆంధ్రభూమి

శనివారం 1, ఏప్రిల్ 1961

లావోస్ పరిష్కార మార్గం

లావోస్ సమస్య పరిష్కారానికి సంప్రతింపులు ప్రారంభం కావడానికి పూర్వం యుద్ధ విరమణ జరగాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అభిప్రాయం. అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు శ్రీ నెహ్రూ అభిప్రాయంతో ఏకీభవించినవి. పదచ్యుతుడైన లావోస్ ప్రధాన మంత్రి కూడా సైనిక చర్యల విరమణ అవసరమని సూచించారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిపాదించిన రాజీ పథకాన్ని సోవియట్ అంగీకరించవచ్చుననే భావం సర్వత్రా కలిగింది. సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో, అమెరికా అధ్యక్షునితోను, అమెరికా విదేశాంగ కార్యదర్శితోను జరిపిన సంప్రతింపులలో కొద్దినవరణలతో సోవియట్ ప్రభుత్వం బ్రిటిష్ ప్రతిపాదనలను అంగీకరింపవచ్చుననే అభిప్రాయం కలిగే విధంగా వ్యవహరించినట్లు కన్పిస్తుంది. బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనలకు రష్యా ప్రభుత్వ సమాధానం ఈవారాంతానికి రావచ్చునని అనుకుంటున్నారు. సోవియట్ వైఖరి సూచన ప్రాయంగా వెల్లడి అయింది.

బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదకంలో యుద్ధవిరమణకు ప్రథమ స్థానం వుండగా రష్యా యుద్ధ విరమణకు పూర్వం. అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ పునరుద్ధరణ జరగాలని పట్టుదలగా వున్నట్లు కనిపిస్తుంది పదవీ భ్రష్టుడైన లావోస్ ప్రధాన మంత్రి సౌవన్న ఫౌమా కూడా, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం వెంటనే సమావేశం కావాలని సూచించారు ఈసంఘంలో కెనడా, పోలెండ్ భారత దేశాలకు సభ్యత్వంవున్నది. లావోస్‌లో తిరిగి యుద్ధం ప్రజ్వరిల్లినప్పుడే ఈ సంఘాన్ని పునరుద్ధరించాలనే ప్రతిపాదన జరిగింది. ఆ ప్రతిపాదనను అప్పట్లో ఎవ్వరూ అంత తీవ్రంగా పరిశీలించలేదు. అప్పుడే ఈ సంఘం తిరిగి పని చేయడానికి పూనుకొని వుంటే పరిస్థితులు ఇంతగా విషమించవు. ఇప్పుడైనా ఈ మూడు రాజ్యాల పర్యవేక్షక సంఘాన్ని పునరుద్ధరించక తప్పదు. అందుకు అందరూ సుముఖంగానే వున్నారు. అయితే యుద్ధ విరమణ జరిగిన తరువాత ఈ సంఘం సమావేశం కావాలా లేక ఈ సంఘం అధ్యర్యానే యుద్ధ విరమణకు సంప్రతింపులు జరగాలా అన్న విషయం మీద ఏకాభిప్రాయం లేదు.

రష్యా సూచించిన విధంగా ముందుగానే పర్యవేక్షక సంఘం సమావేశమైనందువల్ల నష్టం లేదు. లావోస్‌లోని రెండు పక్షాలు యుద్ధ విరమణకు సమ్మతించితే, యుద్ధ విరమణ సంప్రతింపులు ఎప్పుడు, ఎవరి అధ్యర్యంలో ప్రారంభం కావాలనే విషయం మీద అంగీకారం సులభంగానే కుదురుతుంది. బ్రిటిష్ ప్రతిపాదనలను యథాతథంగా రష్యా అంగీకరించలేదని ఈరాజీ సంప్రతింపులను విరమించడం విజ్ఞత కాదు; రాజ నీతిజ్ఞతకు నిదర్శనం కాదు. రష్యా సూచించిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను అంగీకరించి వెంటనే పర్యవేక్షక సంఘ సమావేశాన్ని, అనంతరం జెనీవా రాజ్యాల సమావేశాన్ని జరపడం మంచిది. లావోస్‌లో సైనిక చర్యల విరమణ అత్యంత శీఘ్రంగా జరగాలి. రెండు రోజులుగా పరిస్థితులు తిరిగి విషమించినవి. ముందు యుద్ధ విరమణ జరగాలా లేక, పర్యవేక్షక సంఘం సమావేశం కావాలా అన్న విషయం మీద వాద ప్రతివాదనలతో కాలహరణం చేస్తే పరిస్థితులు పూర్తిగా విషమించ గలవు.

రష్యా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పశ్చిమ రాజ్యాలకు అందినాఅందక పోయినా పర్యవేక్షక సంఘం సమావేశం కావచ్చును. చైనా విధానం ఎలా వున్నప్పటికినీ రష్యా మాత్రం లావోస్‌లో శీఘ్రంగా శాంతి ఏర్పడి, ఆ దేశం తటస్థ రాజ్యాంగ సుస్థిరం కావాలని కోరుతూ వుంది. సమైక్య లావోస్ స్థాపనకు ఇంతకు మించి అనుకూలమైన పరిస్థితి ఏర్పడదు.

పశ్చిమ రాజ్యాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసి వుంటుంది. అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ రస్క్ భారత ప్రధాన మంత్రితో జరిపిన సంప్రతింపులు పశ్చిమ రాజ్యాల విధానాల్లో అవసరమైన మార్పులు తీసుకురాగలవని ఆశింప వచ్చును.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ సంస్థ

కొన్ని మాసాల క్రితం విశాఖ పట్నంలోని నౌకా నిర్మాణ కేంద్రంలో పని తక్కువయ్యే ప్రమాదం వున్నదని వార్తలు ప్రచారం కాగా కేంద్ర ప్రభుత్వం అలాంటి ప్రమాదం లేదని కంపెనీకి తగినన్ని "ఆర్డర్లు" వున్నవని ప్రకటించింది. పని లేక కర్మాగారం మూతపడే పరిస్థితి రాదని అధికారులు ప్రకటించారు. అయితే పార్లమెంటు అంచనాల సంఘం హిందుస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో పని, పని తీరుపై వెల్లడించిన అభిప్రాయాలు నాలుగు మాసాల క్రిందటి వార్తలు సత్యమని నిరూపించినవి.

విశాఖపట్నం నౌకా నిర్మాణ కేంద్రంలోని నిర్మాణ శక్తి పూర్తిగా వినియోగం కావడం లేదని అన్ని విభాగాలకు పూర్తిపని వుండకపోయే పరిస్థితి ఏర్పడవచ్చునని, దేశంలో మరొక నౌకా నిర్మాణ కేంద్రాన్ని స్థాపించే పూర్వం ఈ పరిస్థితిని సరిదిద్దాలని అంచనాల సంఘం సూచించింది. విశాఖ నౌకానిర్మాణ కేంద్రంలో తగినంత పని లేకపోవడానికి గల కారణాలను కూడా అంచనాల సంఘం వివరించింది. ఇక్కడ తయారయ్యే నౌకల ఖరీదు. ఇతర దేశాల్లో అదే నౌకల ఖరీదు కంటే హెచ్చుగా వుంటున్నది. అందువల్ల నౌకా వ్యాపారం నిర్వహించే సంస్థలు కావలసిన నౌకలను ఇతర దేశాల్లోనే కొంటున్నాయని, విశాఖపట్నంలోతయారయ్యే నౌకల ఖరీదు ఎక్కువ కావడానికి గల కారణాలను తొలగించాలని అంచనాల సంఘం ప్రభుత్వానికిసూచించింది.

ఇప్పటికీ కేంద్రప్రభుత్వం బ్రిటన్‌లో వున్న ధరకూ, విశాఖపట్నంలోవున్నధరకూ మధ్యవున్న తేడాను నౌకా నిర్మాణ సంస్థకు చెల్లించి భారతీయ నౌకా వ్యాపారస్థులు విశాఖపట్నంలో తయారయ్యేనౌకలనే ఖరీదు చేయడానికి వీలు చేసింది. అయినా విశాఖ నౌకా నిర్మాణ సంస్థ లాభంపొందలేకుండా వుంది. నౌకా నిర్మాణ కేంద్రంలో పని అంత సమర్థవంతంగా జరగడం లేదని అంచనాల సంఘం అభిప్రాయపడింది. సంస్థ నిర్వహణ పద్ధతుల్లోనూ మార్పులురావలసి వుంటుంది. నిర్మాణ ఖర్చులను ఒక ప్రమాణంలో స్థిరం చేయవలసివుంటుంది. విశాఖపట్నంలో "డ్రైడాక్" నిర్మాణం విషయంలో జరుగుతూవున్న జాప్యాన్నికూడా అంచనాల సంఘం విమర్శించింది ఈకారణాలన్నింటివల్ల ఇక్కడ 1963-64 నాటికి అనుకున్నంతగా ఉత్పత్తి ప్రమాణం వృద్ధి కాదని 1970 ప్రాంతాలగాని ఈ లక్ష్యం సిద్ధించదని అంచనాలసంఘం స్పష్టంచేసింది.

ఈ నౌకా నిర్మాణ కేంద్ర వ్యవహారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిందే.అయినప్పటికి నా కర్మాగారంలో పని తగ్గటం వల్ల ఏర్పడే నిరుద్యోగ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోవలసి వుంటుంది. పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమించకముందే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ప్రమాదభరిత పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అవసరం.

కేంద్ర ప్రభుత్వమున్నూ అంచనాల సంఘం హెచ్చరికను గుర్తించి ద్వితీయ నౌకా నిర్మాణ కేంద్ర స్థాపనకు ఉపక్రమించే పూర్వం ఈ కేంద్రంలో తగినంత పని వుండెటట్లు చూడాలి. లేని పక్షంలో మరొక ఉపపరిశ్రమ స్థాపనకుగల అవకాశాలను పరిశీలింపవలసి వుంటుంది.

ఆరోగ్య ప్రవర్ధకమైన ఆహారం

డాక్టర్ ఆన్ డాలీ

పిల్లలకు ఆరోగ్యకరమైన పుష్టినిచ్చే ఆహారం పెట్టే పద్ధతులను తెలుసుకొనాలని ప్రపంచంలోని తల్లులందరూ అభిలషిస్తూంటారు. ప్రసూతి, తదితర చికిత్సాలయాలలో విశేషానుభవంగల డాక్టర్ ఆన్ డాలీ,పిల్లలకు ఆహారం ప్రాముఖ్యాన్ని ఈవ్యాసంలో వివరించారు.

ఓగ్రామంలో ఓ నర్సు ఉన్నది ఓరోజు ఒక తల్లి అనర్సు దగ్గరకు వెళ్ళి తన కష్ట సుఖాలను చెప్పుకొన్నది అమెకు మూడేళ్ళ కొడుకు ఉన్నాడు కానీ మూడు సంవత్సరాల వయస్సుకు తగిన పెరుగుదల లేదు ఆ పిలవాడిలో అంతవయస్సున్నట్టు కనిపించదు పటిడన్నం తినలేడు ఓపిక లేదు పొదస్తమానం ఎండలో కూర్చుని వళ్లు గొక్కుంటూ దగ్గుతూ ఉంటాడు "అన్నం తినడు ఆకలి లేదు వాడికి" అన్నది ఆతల్లి

"ఓపిక పట్టండి ఇప్పటికంటే ఎక్కువసార్లు తిండి పెడుతూండండి. ఒక్కొక్క సారి కొంచెం కొంచెం మాత్రమే. సుమా! బలవంత పెట్టకండి మంచి మాటలుచెప్పి, కథలటివంటి చెప్పి అన్నంతినాలని పిల్లవాడికి అనిపించేట్టు చూడండి" అన్నది నర్సు

"ఊరిబయట చేలల్లోనూ, అక్కడా మొలుస్తయ్ చూడండి. ఆ కూరగాయలొక్కటే వాడికి ఇష్టమైన తిండి అక్కడికిపోయి వాటిని కోసుకుని పచ్చివాటినే తింటూంటాగ అట్లాగే చెయ్యనివ్వ మంటారా?"

"వాడికి అంత ఇష్టమైతే అవే తిననివ్వండి వాటిలో పుష్టి ఉన్నది అయితే కేవలం అవి మాత్రమే తిన కుండా చూడండి శరీర పోషణకు ఇంకా చాలా అవసరం

చెరువుచేసే అలవాటు:- చాలినంత తినకపోవడమే కాక, సరయినది తినకపోవడం కూడా తప్పేనని తెలుసు నర్సుకు ఏమి తినవలసినది తెలియక చాలా మంది జబ్బుపడుతున్నారు కొంతమందికి కొన్ని మాత్రమే తినడం అలవాటు మార్పుకు ఇష్టపడను అందువల్ల కూడా జబ్బు చేయవచ్చు పుష్టి అంతా పోయేటు సందుతారు కొంత మంది ఆహార పదార్థాలను ఇష్టపడి తినేదాన్ని అని తల్లికి ఇలా చెప్పింది:

"పిల్లవాడు ఎంత తిన్నాడూ అనే విషయం గురించి కలత పడవద్దు నేను చెప్పబోయే ఈ ఆరు రకాల ఆహారాలలో యేదో ఒకటి పెడుతూండండి (1) మాంసం, చేపలూ, గుడు చిక్కుడు గింజలువంటివి (2)పాలూ పాలతో తయారు చేసినవి (3) ఆకు కూరలూ, పసుపు రంగు కూరగాయలూ (4) ఏ రకం వైనా సరే పండ్లూ (5) బంగాళా దుంపలవంటి దుంపలు (16) రొట్టె పిండి, పప్పులూ"

"మనుషులు చేతులతో పనిచేస్తారు ఇండ్లను నిర్మిస్తారు పరికరాలను తయారు చేస్తారు వస్త్రాలు నేస్తారు మరి పిట్టన్నింటికి సరయిన సరంజామాను ఎందుకాక పోతే సరయినవి తయారు కావుగదా? ఈ పనులన్నింటి మాదిరిగానే రక్తాన్నీ ఎముకలనూ, చర్మాన్నీ నిర్మించుకోవలసి ఉంటుంది మానవశరీరము

"దేహమూ, అవయవాలూ సరిగ్గా పనిచెయ్యాలంటె సరయిన పదార్థాలను తినాలి సరయిన ఆహారమైతే సరి. ఎప్పుడూ ఒకేరకం ఆహారం తినాలనేమీ లేదు ప్రాటిన్సులు మొదటివి అంటే మాంసం, చేపలవంటివి.

ఇవి చాలా ఖరీదైనవేనకోండి అయితే ఈ రకం పోషక పదార్థాలున్న ఇతర ఆహార పదార్థాలుకూడా కలవు చిక్కుడుకాయలూ— కొన్ని రకాల కూరగాయలూ శరీర నిర్మాణ పదార్థము ప్రొటీన్, ప్రొటీన్‌లు లేని శరీరము గడ్డితో కట్టిన ఇల్లుమాదిరిగా ఉంటుంది"

"ఈ పోషక పదార్థాలు తినడంలే దనేసంగతి చాలామందికి తెలియదు, తెలియకపోవచ్చు విగ్రహం పుష్టిగా ఉంటే ఉండవచ్చు కానీ బలం ఉండదు త్వరగా జబ్బుచేస్తుంది ఈరకం మనుషులకు

"ప్రాటిన్లు బాగా తక్కువైతే ఓ రకం జబ్బువస్తుంది దానితో మరణించినా మరణించవచ్చు ఆహారలోపం కారణంగా జబ్బుపడే వారికి ఇది చాలా అవసరం ఆరోగ్య వంతులకూ ప్రొటీన్లు అవసరమే ఈ పోషక పదార్థం లేకపోతే శరీరం సక్రమంగా యెదగదు అందుకనే ఎట్లయినాదీన్ని సంపాదించి తినడ మవసరమవుతుంది" అన్నది నర్సు

"ప్రొటీన్లూ— ఏదో కొత్త పేరే చెప్పావ్, అయినా నువ్వు చెప్పిన రకం ఆహారాలను ఇంటో అందరికీ సమకూర్చడానికి యత్నిస్తాను" అన్నది ఆ తల్లి

గోవా విముక్తి సమస్య

అమెరికా అధ్యక్షునికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 31

గోవాకు సత్వరంగా స్వాతంత్ర్యం సిద్ధించడానికి తగు చర్యలను తీసుకొనవలసిందిగా అమెరికా అధ్యక్షుడు కెన్నెడీని అభ్యర్థిస్తూ గోవా జాతీయ పక్షం అధ్యక్షుడు జె యమ్. డిసౌజా నిన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌కు ఒక విజ్ఞప్తిని సమర్పించారు. పలన వ్యతిరేకోద్యమాలకు అమెరికా చేయూత నిస్తున్నందుకు డిసౌజా తన హర్షాన్ని వెల్లడించారు అంగోలా విషయంసమితిలో చర్చకు వచ్చినప్పుడు అమెరికా అవలంబించిన సానుభూతి వైఖరిని ఆయన ప్రశంసించారు

వ్యాఖ్యలు-విమర్శలు

అమ్మకం పన్ను

రాష్ట్ర ప్రభుత్వాలకు నామధేయంగా తయారైన అమ్మకం పన్ను రద్దు కావడం వుంతదు డబ్బు అవసరంఎక్కువైనప్పుడలా ఈ పన్ను పెరుగుతూ వుండవచ్చు. ప్రధానమైన జీవితావసర వస్తువులపై అమ్మకం పన్నును రద్దు చేయాలని చాలా కాలంగా విక్రయదారులు వినియోగ దారులు కూడా ఆందోళన చేశారు ఇంకా చేస్తున్నారు కూడా ఆహారధాన్యాలపై విధించిన విక్రయ పన్ను విధానంలో కొన్నిమార్పులు జరిగినవి. కాని ఇతర జీవితావసర వస్తువులపై విధిస్తు విక్రయ పన్నులో మాత్రం మార్పు జరగలేదు.

వెన్న, నెయ్యి, మాంసముల విక్రయంపై విధిస్తున్నపన్నును రద్దు చేయాలని వర్తకులు ఆర్థిక మంత్రివద్దకురాయబారంవెళ్ళారు. సాధకబాధకాలను వివరించారు విషయాన్ని సానుభూతితో పరిశీలించి అవసరమైన చర్య తీసుకోగలమనిరాయబారవర్గానికివాగ్దానం చేశారు. తిరిగి మొన్న రాష్ట్ర విధాన సభలో ఈ పదార్థాలపై అమ్మకంపన్ను రద్దు విషయంలో చేయకలిగినదంతా చేస్తామని హామీ ఇచ్చారు.

ఆర్థిక మంత్రికి అంత సానుభూతి వుంది చేయాలనే సంకల్పం వుంది కూడా ఇంతవరకు ఏమీ జరక్క పోవడానికి అధిగమింప వీలుగానిఅవరోధాలు ఏమున్నవో తెలియదు. అసలు మంత్రుల సమాధానాలు, పరిపాలనావిధానాలు ఒక ఒరవడిలో వుంటూ అకుకు అందకుండా పోకకు భాందకుండా వుంటవి ప్రభుత్వాలు మారినా, మంత్రి వర్గాలుమారినా, ఆఖరికి రాజ్యాంగాలు మారినా ఈ ఒరవడి మాత్రం మారడం లేదు. అనేక సమస్యలకు అదే మూల కారణం.

ఆంధ్రలో రైలుదార్లు

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు రాష్ట్ర విధాన సభలో రాష్ట్రంలో అవసరంగా ఏర్పడవలసిన రైలు మార్గాలు గురించి కేంద్ర రైల్వే మంత్రికి వివరించినట్లు చెప్పారు. వారు ప్రతిపాదించిన ఏడు రైలు మార్గాలు అవసరమైనవే వాటిలో నాలుగు మార్గాలు మరింత ముఖ్యమైనవని మంత్రి పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంత అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞాపనలు కేంద్ర ప్రభుత్వ పరిశీలనకే రావడంలేదు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ శాఖలన్నింటి వైఖరి ఒకే విధంగా వుంటున్నది. తృతీయ ప్రణాళికలో కూడా ఆంధ్ర ప్రాంతంలో కొత్త రైలుమార్గాలే ఏర్పడే సూచనలు కన్పించడం లేదు అధమం రాష్ట్రప్రభుత్వం ప్రధానమని సూచించిన నాలుగు రైలు మార్గాల్లో ఒక్క రైలుమార్గ పరిశీలనకైనా రైల్వే మంత్రిత్వ శాఖ పూనుకునేటట్టు కన్పించదు

సింగరేణి బొగ్గు గనులపల కొత్త గూడెం విశేష ప్రాధాన్యం వహించింది. ఆ ప్రాంతంలోనే ఒక ఎరువుల ఫాక్టరీని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది ఈ ఫాక్టరీ ఎవరి పరంగా ఏర్పడినప్పటికీ, ఫాక్టరీ నిర్మాణానికి, నిర్మాణానంతరం ఫాక్టరీలోత యారయ్యే సరుకులకు తగినన్ని రవాణా సౌకర్యాలు వుండాలి. లేని పక్షంలో ఫాక్టరీనిర్మాణ ఖర్చులు అధికం కావడం అలా వుండగా, ఫాక్టరీలో ఎరువుల ఉత్పత్తి ప్రారంభమైన తరువాత ఇప్పుడు సింగరేణి బొగ్గు సరిచిపోయినట్టే ఎరువులూ, రవాణా సదుపాయాలు లేక నిల్వ ఉండిపోవలసి వస్తుంది.

ఇతర రైలుమార్గాల నిర్మాణం గురించి కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ఆలోచన చేసినా కొత్తగూడెం విశాఖపట్నం రైలుమార్గం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కోసుకోవాలి. ఆంధ్ర పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానిదే ఏ చిన్న పథకమూ ఢిల్లీలో పరిశీలనకు వచ్చేటట్టుకనిపించదు.

పోలియోవ్యాధి విస్తరణ

కృష్ణా జిల్లాలో ఉధృతంగా ప్రారంభమైన పోలియో వ్యాధి ఇతరప్రాంతాలకూవ్యాపిస్తున్నది అటు గుంటూరుజిల్లాలోనూ, ఇటు ఖమ్మం జిల్లాలోనూ ఈవ్యాధితల చూపినట్టు వార్తలు వినున్నవి. విజయవాడలో ఈవ్యాధిపైప్రసిద్ధ వైద్యుల గోష్ఠి జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఈవ్యాధి ప్రమాదాన్ని గుర్తించింది. నివారణ చర్యలను తీసుకోగల సాధనసంపత్తి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు

జాతీయ సమస్య భావించి కేంద్ర ప్రభుత్వం వ్యాధినివారణకు, నిరోధానికి చర్యలు తీసుకోవలసిన వుంటుందని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి వి జి రాజు వెలడించారు, ప్రపంచ ఆరోగ్య సంస్థ టీకాల మందును పంపనున్నట్లు వ్యాధి ఇతర జిల్లాలకు వ్యాపించకుండా కృష్ణా జిల్లా సరిహద్దులలో ఏర్పాట్లుచేసినటు కూడా రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి వెల్లడించారు కాని ఈ ఏర్పాట్లు ఏవీ ప్రయోజన కరంగా వున్నట్టు కన్పించదు కృష్ణాజిల్లా సరిహద్దులనుదాటి పరిసర ప్రాంతాల్లో వ్యాధి విజృంభిస్తున్నది.

వ్యాధి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోగల స్థితిలోలేదు. కాని వ్యాధి తగిలిన వారికి చికిత్సాసౌకర్యాలనుకల్పించే విషయంలో తీసుకోవలసినంత శ్రద్ధతీసుకోలేదు విజయవాడనుంచి ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టరు శ్రీ తాడికొండ కామేశ్వరరావు ఈసమస్యపై వ్రాసినవ్యాసం నిన్నటి పత్రికలో ప్రచురితమైంది హోమియోపతిలోఈ వ్యాధికి చికిత్స వున్నదని వారు వ్రాశారు రాష్ట్రప్రభుత్వం ఆధునిక వైద్యం మీద నే ఆశలు పెటుకొనకహోమియోపతిలోనూ ఇతర దేశీయ వైద్య విధానాలోనూ వున్న చికిత్సా విధానాలను పరిశీలించి వ్యాధిగ్రస్తులకు వెంటనే సహాయం లభించే ఏర్పాట్లు చేయవలసి వుంటుంది

చైనా బృందం ప్రసంగాలు

ప్రభుత్వ తీవ్రదృష్టి

న్యూఢిల్లీ మార్చి 31

ప్రపంచ శాంతిమండలి సభలకు హాజరయిన చైనా బృందం ప్రసంగాలపట్ల భారత ప్రభుత్వం తీవ్ర వైఖరి అవలంబించినట్లు తెలుస్తున్నది

చైనానుంచి 20 మంది ప్రతినిధులు యీ సమావేశానికి హాజరయినారు వారు యీ దేశాన్ని ఎప్పుడు విడిచివెళ్ళేది తెలియచేయలేనందుగా అఖిలభారత శాంతి మండలిఅధ్యక్షుడైన పండిత్ సుందరలాల్‌కు అధికారపూర్వకంగా ఒక లేఖ వ్రాసినటు లాటవర్గాలలో అనుకొంటున్నారు

ఈ వారారంభంలో లోక్‌సభలోను, మొన్న రాజ్యసభలోను చైనాబృందాన్ని యీ సమావేశాలకు హాజరు కానిచ్చినందుకు ప్రభుత్వం తీవ్ర విమర్శలకు గురయింది చైనా బృందం వారి ప్రకటనలను 'చాలా అభ్యంతకరమైనవి'గా ప్రధాని యీ విమర్శలకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

శాంతి మండలి సమావేశం ముగిసింది కాబటి, యీ బృందం ఇంకా యీ దేశంలో ఉండటం అవాంఛనీయం టాగూరు శతవార్షంతి సమావేశంనుంచి చైనా ప్రతినిధులు నిష్క్రమించారు ఈ సమావేశానికి అధ్యక్షతనహించిన ప్రొఫెసరు హుమయూన్ కబీరు మాట్లాడుతూ, టాగూరు జీవించిఉన్నట్లయితే'టిబెట్'ను అణగదొక్కినందుకు చైనా చర్యను నిరసించి ఉండివారే నన్నారు మంచూరియాను అవమాన పరచినందుకు జపానును విమర్శించినట్లే టిబెట్ ఆక్రమణపైచైనానువిమర్శించిఉండేవారన్నారు. ఈ ప్రసంగానికి అభ్యంతరం తెలియచేస్తూ చైనా బృందం యీ సమావేశం నుంచి నిష్క్రమించారు.

సభ నుంచి వెళ్లిపోతూ ఒక చైనా ప్రతినిధి, అధిక సంఖ్యాకులైన భారతీయులు చైనాతో ఉన్న వివాదాన్ని పరిష్కారం చేసుకోవాలని వాంఛిస్తున్నారనీ, కాని కొందరు భారతీయులు దానిని భగ్నం చేయటానికి ప్రయత్నిస్తున్నారనీ, వీరు 'బ్రిటిష్ సామ్రాజ్య వాదబీజాలను' నంక్రమింప చేసుకొన్నారనీ అన్నారు

పి టి ఐ విలేకరి ఇలా వ్రాశారు: ప్రపంచ శాంతి మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ జె డి బెర్నాల్ చైనా-భారత వివాదాన్ని ఈ సమావేశంలో చర్చకు తీసుకొని రాకపోవటాన్ని సమర్థించాడు ఇది ప్రపంచ శాంతిని భగ్నం చేసే సమస్య కాదన్నాడు సంప్రదింపులద్వారా యీ సమస్యను పరిష్కారించు కోవాలని ఆయన ఉద్దేశం.

సింధు కమిషన్ సమావేశం పూర్తి

కాల్వ ఒప్పందం అంశాలపై సమగచర్చ

న్యూఢిల్లీ, మార్చి 31

గత 3 రోజులుగా జరుగుతున్న సింధు కమిషన్ సమావేశం నేటితో ముగిసింది. ఏప్రిల్ అఖరువారంలో కరాచిలో తిరిగి కమిషన్ సమావేశమవుతుంది. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య కాల్వల, నదుల ప్రవాహ వివరాలు, సింధునదీ జలాల ఒప్పందం క్రింద పాకిస్తాన్‌కు నిటి సరఫరాలను క్రమబద్ధం చెయ్యడం మొదలైన అంశాలపై చర్చలు జరిగాయి

హిల్లరీ బృందానికి నేపాల్ అనుమతి

ఖాట్మండూ. మార్చి 30

అమాదబ్లంశిఖరాన్ని ప్రభుత్వాను మతి లేకుండా అధిరోహించినందుకు ఎడ్మండ్‌హిల్లరీ సమర్పించిన క్షమార్పణను 10 రోజుల పరిశీలన తరువాత నేపాల్ ప్రభుత్వం ఆమోదించి 'మకాలూ' శిఖరాన్ని అరోహించడానికి అనుమతిని ఇచ్చింది ఈ ఉల్లంఘన నేరానికి 15 000 రూపాయలు జరిమానాగా చెల్లించాలనీ నేపాల్ పర్వతాధిరోహణ చటాన్ని ఇకముందు ఉల్లంఘించరాదనీ నేపాల్ ప్రభుత్వం హిల్లరీని హెచ్చరించింది. హిల్లరీ జరిమానా చెల్లించి తన అరోహణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు.

కోలూరు బంగారు గనుల భవితవ్యం

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టీ సూచన

బెంగుళూరు, మార్చి 31

జాతీయం చేయబడిన కోలారు బంగారం గనులకు కేంద్రం ఆర్థిక సహాయాన్ని కొనసాగించని పక్షంలో వాటిని మూసివెయ్యడమో, లేక కేంద్రానికి స్వాధీనం చెయ్యడమో తప్ప మరో మార్గం లేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టీ నిన్న శాసన సభలో వెల్లడించారు దేశంలో బంగారం ధరకు, అంతర్జాతీయ ధరకు ఉన్న తేడాను ప్రస్తుతం కేంద్రం సహాయంగా ఇస్తున్నది. కోలారు బంగారానికి అంతర్జాతీయ ధరనే అనుసరిస్తూంటే పక్షంలో గనుల నిర్వహణ ఆర్థ్యమని ఆయన వెల్లడించారు,

చిరుపోలు లంకలో రాజానర్సింగ్ హోం

పెదకళ్ళేపల్లి, మార్చి 31

దివితాలూకా చిరుపోలు లంకలో "సాహిత్యశ్రీ" డాక్టర్ అరిగె వెంకటేశ్వరు స్వంత నర్సింగ్ హోం శాలరాజా నర్సింగ్ హోమ్కు ఈ నెల 27 న పంచాయతీ అధ్యక్షులు శ్రీ బాలకోటయ్య ప్రారంభోత్సవం జరిపారు. డాక్టరు గారికి ఆదర్శమూర్తి అయిన కవిరాజ త్రిపురనేని రామస్వామి చౌదరి చిత్రపటానికి నడకుటిది శ్రీరామమూర్తి పుష్పమాలలువేశారు. పంచాయితీఉపాధ్యక్షులుశ్రీమీరయ్య ప్రసంగించారు. శ్రీ యుతులు నెలబాలుడు, అంకినీడు నడకుదిటి నరసింహారావు ఈ నర్సింగ్ హోంను నిర్వహిస్తారు సభానంతరం జేనేటివిందు జరిగింది.

ప్రజా సోషలిస్టు కార్యకర్త తొలగింపు

త్రివేంద్రం, మార్చి 31

ఈ మధ్య పార్టీ క్రమశిక్షణకు భంగకరమైన ఒక ప్రసంగాన్ని చేసినందుకు కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం మొన్న శ్రీ బి సి వర్గీస్ అనే ప్రముఖ సభ్యుని పార్టీ నుంచి తొలగించింది.

శాసన సభలోని ప్రజాసోషలిస్టు పార్టీ ఉపనాయకునికి గూడా నంజాయిషీ నోటీసులు జారీచేసింది.

కొత్తగా ఇద్దరికి కాంగ్రెసు పార్టీసభ్యత్వం

హైదరాబాద్, మార్చి 31

స్వతంత్ర సభ్యుడు శ్రీ కె. జగన్మోహన రెడ్డిని, ప్రజా పార్టీ సభ్యుడు శ్రీ ఎస్ కె కె. కృష్ణారావాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలోని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొనేందుకు కాంగ్రెసు పార్లమెంటరీసంఘం సమ్మతించిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ పి. విరాజేశ్వరరావు వెల్లడించారు.

నగర ఉపాధ్యాయుల గోష్ఠి

గత 25 తేది ఉదయం 10 గంటలకు హైదరాబాదు దక్షిణ 'ఎ' ప్రాంతపు వైజ్ఞానిక సంఘం ఆధ్వర్యమున పాహాగంజ్ కేంద్రపాఠశాలలో బేసిక్ విద్యావిధానంపై గోష్ఠి జరిగినది. సభలో ఈప్రాంతపు ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు. సభకు శ్రీ లక్ష్మణ్‌రావుగారు అధ్యక్షతవహించారు శ్రీమతి సరస్వతీదేవి లెక్చరర్ పేలిక్ స్కూలు హైద్రాబాద్ ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ ప్రకాశరావు గారు సభకులకు ఆహ్వానము చెప్పారు.

సత్తెనపల్లి తాలూకా యువజన కాంగ్రెస్

సత్తెనపల్లి, మార్చి 31

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ తురగా సుబ్బారావు ఇంటో తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం శ్రీ సి హెచ్ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగి తాలూకా యువజన కాంగ్రెసును ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

డాక్టరు గొడిసేని కోటయ్య, కార్యదర్శి శ్రీయుతులు అమ్మిశెట్టి కోటేశ

శ్రీ శ్రీరాములును నగరంనుంచి బదిలీ చేయరాదు

ఎన్. జి. ఓ. ల వార్షిక సమావేశం తీర్మానం

హైదరాబాదు, మార్చి 31

ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి ఓ ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. శ్రీరాములును నగరంలోనే ఉండేట్టు చూడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఆ సంఘం వార్షిక సమావేశం తీర్మానించింది. అంతకు ముందు ఈనెల 29న సంఘం కార్యవర్గ సభ్యులు ముఖ్యమంత్రిని కలుసుకుని శ్రీ శ్రీరాములు నగరంలో ఉండవలసినఅవసరాన్ని అయనకు వివరించారు ముఖ్యమంత్రి వీరి అభ్యర్థనను శాంతంగ ఆలకించినట్లు తెలుస్తున్నది. శ్రీ శ్రీరాములును నగరం నుండి బదిలీ చేస్తూ ఉత్తరువులు జారీ అయిన సంగతి పాఠకులకు తెలిసిందే.

ఎన్ జి. ఓ. ల సంఘం వార్షిక సమావేశాలు సమాప్తం అయినాయి ఈ సభలకు ముఖ్య మంత్రి ప్రారంభోత్సవం చేశారు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రభృతులు సభలలో ప్రసంగించారు.

ప్రస్తుతం ఆమలులో ఉన్న ప్రభుత్వ పరిపాలనా విధానాన్ని సవరించడానికి, ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనాని యమాలను, సర్వీసు నిబంధనలను మార్చడానికి, వివిధ శాఖలలో అమలులో, ఉన్న ప్రాసీజరు, నియమావళి మొదలగు వాటిని సవరించ డానికి సంబంధించిన అనేక ప్రతిపాదనలు సమావేశంలో చర్చకు వచ్చాయి

ఈ అన్ని విషయాల మీద ప్రభుత్వానికి సమగ్రమైన ప్రతిపాదనలను సమర్పించాలని మారుతున్న ఆధునిక పరిపాలనా లక్ష్యానికి అనుగుణంగా వాటిని సవరించడానికి నిర్మాణాత్మక సూచనలు చెయ్యాలనీ సమావేశం నిర్ణయించింది.

కరువుబత్తాన్ని జీతంలో కలిపేయాలనీ, కేంద్ర ప్రభుత్వ రెండవ వేతన సంఘం సిఫారసుల కనుగుణంగా అదనపు కరువు బత్తాన్నీ, ఇంటి అద్దెను, సక్షపరిహార బత్తాలను మంజూరుచేయాలనీ. ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని కూడా సమావేశం తీర్మానించింది రెండవ వేతన సంఘం సిఫారసులను మద్రాసు, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన సంగతి పాఠకులకు విదితమే.

1961 సంవత్సరానికిగాను ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ ఏ. శ్రీరాములు అనుబంధ అధ్యక్షులు: శ్రీ జి బి రామరావు ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎస్ మహబూబ్, బి బి రామకృష్ణరాజు, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ ఎస్. శ్రీపతిరావు.

దేవాలయాలమాటున దొంగసారా వ్యాపారం

తాడేపల్లిగూడెం, మార్చి 31

అమాయక జనంలో ఉన్నమూఢాచారాలను అసరాగా తీసుకొని విగ్రహాలను ప్రతిష్టించి డబ్బు గడించడం, 'దైవభక్తి' పేర ధనార్జన చేయడం యీ నాటికీ విరివిగా సాగుతున్న సంగతి ఈ ప్రాంతంలో వెలుస్తున్న 'దానమ్మ' గుళ్లవలన స్పష్టమౌతున్నది

దువ్వ, వరిఘేడు బాటలో ఓ చిన్నపాటి శ్రీ విగ్రహాన్ని నెలకొల్పి దానికి 'దానమ్మ' అని నామకరణం చేసి 15 సంవత్సరాలుగా జాతరలు సాగిస్తున్నారు. దాని ఆదాయం దినదినం పెరిగి స్థానికులకూ, పూజార్లకు కడుపులోచల్లకదలకుండా కాలం వెళ్ళదీసే అవకాశం లభించింది ఈ దేవాలయవద్ద పశుబలి, మాంసభక్షణ, కల్లు సారాలను విరివిగా సేవించడం జరుగుతున్నది. దేవాలయం ముందు మాత్రం "బలినిషేధం" అన్నబోర్డు నెత్తురు మరకలతో వ్రేలాడుతూ ఉంటుంది.

ఈ దేవాలయం ఆదాయాన్ని చూచి నోటిలో నీరూరని మిరికొండకు అత్తిలి ఫిర్కాలో పల్లిపాడువద్ద మరో "దానమ్మ"ను వలయించారు

మద్యనిషేధ చట్టం బాధ నుండి విముక్తి చెందడానికి, త్రాగుబోతులకు ఈ క్షుద్ర దేవతల ఆలయాలు బాగా ఉపకరిస్తునట్లు తెలుస్తున్నది ఈ దేవాలయ చాటున దొంగసారా ఉత్పత్తి అమ్మకాలు విరివిగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. తాడేపల్లిగూడెంలో బలుసులమ్మగుడి, ఆంజనేయుల గుడి ప్రాంతాల్లో నే కాక "గాంధి మంటపం" వద్ద కూడా సారా అమ్మకం జరుగుతున్నదనుకుంటున్నారు. (స్వ. వి.)

క్లీవ్‌లాండ్ (అమెరికా) మార్చి 31

ఈనగరంలోనిన్న అగ్నిప్రమాదం సంభవించి నీగ్రోల వాడలోని ఒక భవనం దగ్ధమైపోయిన ఫలితంగా 5 మంది మరణించారు. మరో బాలుగురి జాడ తెలియడంలేదు.

పంచాయతీ సమితులు స్వశక్తిపైఆధారపడాలి

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ యస్. కె. డే ఉద్బోధ

సల్లగొండ, మార్చి 31

కేంద్రసమాజాభివృద్ధి మంత్రి శ్రీ యస్. కె. డే ప్రజాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డితోను, అభివృద్ధిశాఖ కమీషనరు శ్రీ నరసింహంతోను కలసి ఈ జిల్లాలోని సూర్యాపేట పంచాయతీసమితి ఈ నెల 29 న దర్శించారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ప్రవేశపెట్టినతరువాత పొడచూపిన సమస్యలను చర్చించేందుకు జిల్లా పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశాన్ని, పంచాయతీ సమితి సభ్యుల సమావేశాన్ని యీ సందర్భంలో ఏర్పాటు చేశారు.

సూర్యాపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. రాజేశ్వరరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ యస్ కె డే ప్రసంగిస్తూ ఇలా అన్నారు; సూర్యాపేట పంచాయితి సమితిఅభివృద్ధికి ఏంచేయాలో ఢిల్లీలోని ప్రభుత్వ నిర్ణయించవలేదు. రాష్ట్రప్రభుత్వంకూడా యీపనిచేయలేదు. అందుకే పంచాయతిరాజ్యాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అధికారాలు నిధులు జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు అప్పగించాము. తమప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి కావలసిన పథకాలను నిర్ణయించుకోటం వాటివిధి.

సమితి ప్రాంతంలోని మానవశక్తి సంపదని వినియోగించుకొనే రీతిలో పథకాలను తయారు చేయాలన్నారు ఈ సమితులు కేవలం ప్రభుత్వం మీదనే ఆధార పడకుండా, పన్నులు విరాళాలు వసూలుచేసి సమితి కార్యక్రమాన్ని కొనసాగించాలి.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణను అమలు చేసిన తరువాత ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పులను గురించి శ్రీడే సభ్యులను విచారించారు. వెనుకబడిన తరగతుల వారికి పంచాయతీ సమితుల తయారు చేసిన కార్యక్రమాలను గురించి కూడా విచారించారు. గ్రామ సభలలో పంచాయితీ సభ్యులు సంప్రదిస్తున్నారా అని ప్రశ్నించారు.

పంచాయతీ సమితి చట్టం

పంచాయతీ సమితులపై జిల్లా పరిషత్తులకు అధిపత్యం ఉండేందుకు పంచాయతీ చట్టంలో అవకాశం కల్పించలేదని శ్రీ ఆర్. రాజేశ్వరరావు అన్నారు అలాగా పంచాయితీ సమితులకు గ్రామ పంచాయతీలపై అధికారాలు లేవు అయినా, గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల మధ్య సహకారమున్నదన్నారు

రాజకీయాలను చొరనివ్వ కూడదు

పంచాయితీ సమితులను రాజకీయాలకు దూరంగా ఉంచవలసిన అవసరాన్ని గురించి శ్రీ పి. రంగారెడ్డి వివరించారు

పంచాయితీ రాజ్యాన్ని జయప్రదం చేయటానికి యావన్మంది ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి పంచాయతి సమితికి అవసరమైన సలహాలిచ్చేందుకు తగినంతనిబ్బంది ఉన్నదని, దానిని పూర్తిగా వినియోగించుకోవాలని ప్రణాళికా మంత్రి సలహా ఇచ్చారు.

గ్రాము రోడ్ల నిర్మాణానికై ప్రజల విరాళాలను 50 శాతం నుంచి 20 శాతానికి తగ్గించాలని, యీపనులను పారంభించేందుకు అడ్వాన్సు నివ్వాలని పంచాయతీ సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ప్రతి తాలూకాకు ఒక భూసారసంరక్షణ సహాయ అధికారిని నియమించాలని యీ సభలో తీర్మానించారు. ప్రస్తుతం జిల్లాకొక సహాయ అధికారి ఉన్నారు.

ప్రారంభంలో జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి ఎస్. రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీమట్టా రెడ్డి వందన సమర్పణ చేశారు.

భారతీయ కార్మిక సమాచార దర్శిని

న్యూఢిల్లీ, మార్చి 30

భారత ప్రభుత్వ కార్మిక సమాచార కార్యాలయం కార్మిక వ్యవహారాల సహమంత్రిత్వశాఖ గ్రంథ 1959 వ సంవత్సరపు కార్మిక సమాచార దర్శిని ప్రచురించాడు. ఉపాధికల్పన వేతనాలు, సంపాదన, జీవనవ్యయ ప్రమాణాలు పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమం, పారిశ్రామిక గృహనిర్మాణం, కార్మికుల ఆరోగ్యం, భద్రత, కార్మిక చట్టాలు, బాట నిర్వహణ, విదేశాలలోని భారతీయ కార్మికులు, ప్రపంచ కార్మిక సంస్థ మొదలైనవారి సమాచారం అందులో పొందుపర్చబడింది. ప్రతి ఖరీదు రు. 18 50 వ్రతులు కావలిసిన వారు యీ క్రింది చిరునామాకు వ్రాయాలి. మేనేజరు, ప్రచురణల శాఖ, సివిల్‌లైన్సు, న్యూఢిల్లీ.

రష్యాలో అండకూలి 145 మంది మృతి

మార్చి 13 వ తేదీని జరిగిన ప్రమాదంపై అధికార ప్రకటన

మాస్కో, మార్చి 31

యుక్రెయిన్ రాష్ట్రంలోని కేవ్ పట్టణం సమీపంలో యీ నెల 13వ తేదిని ఒక అండ కూలి పోయిన ఫలితంగా 145 మంది మరణించారనీ. 143 మంది గాయాలు తగిలాయనీ నేడు అధికార పూర్వకంగా వెల్లడైనది ఈ ప్రమాదం సంభవించగానే ప్రభుత్వం ఒక విచారణా సంఘాన్నికూడా నియమించినది. ఆ విచారణ సంఘం నేడు సమర్పించిన నివేదికలోపై వివరాలను పేర్కొన్నది.

యండపల్లి గ్రామ పంచాయతీ రద్దు

(అంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 31

తూర్పుగోదావరి జిల్లాలోని యండపల్లి పంచాయితీని రద్దుచేస్తూ స్థానిక స్వపరిపాలనాశాఖ డైరెక్టరు ఉత్తరువుచేశారు. పంచాయితీలోని మురుగదాలు ఇందుకు కారణం.

పంచాయితీ అధ్యక్షుడు మెజారిటిని కోల్పోయినందువల్ల పరిపాలనలో ప్రతిష్టంభన ఏర్పడింది. తీర్మానాలను అమోదించడానికి అనువైన మెజారిటీ ఉండికూడా పంచాయితీ, బడ్జెటు ప్రతివాదనలు, పరిపాలనా నివేదిక మొదలగు ప్రధాన విషయాలను అమోదించ నిరాకరించింది పంచాయితీ పరిపాలనలో ప్రతిష్టంభన కలిగించడమే మెజారిటీ సభ్యుల లక్ష్యమైనట్లు తోస్తున్నది

ఈ విషయాలన్నింటినీ పరిశీలించిన మీదట స్థానిక పరిపాలనాశాఖ డైరెక్టరు దీనిని రద్దు చేయడానికి ఉత్తరువులు జారీచేశారు

హైదరాబాదు రోటరీక్లబ్బు ప్రపంచ సౌభ్రాతృత్వ వారం

(అంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 31

హైదరాబాదు రోటరీక్లబ్బు అధ్యక్షుని మొన్నరాత్రి రిజిస్టు హోటల్లో 'ప్రపంచ సౌభ్రాతృత్వ వారం' జరిగింది

ఢిల్లీలోని అమెరికా సమాచార గ్రంథాలయం సాంస్కృతిక వ్యవహారాల అధికారి శ్రీ జాన్ ఎల్. మాక్స్ కెనడా కాన్సులేటు శ్రీ న్యూమాన్, హైదరాబాదులో చెందిన శ్రీ ఎ. ఎమ్ జూస్టస్ ప్రభృతులు ప్రసంగించారు.

క్లిబ్బు అధ్యక్షులు శ్రీ పి. ఎల్. భండారీ ప్రసంగిస్తూ ఆధునిక సాంకేతికాభివృద్ధి 'జాతియితా' భావం అర్థాన్ని మార్చి, ప్రపంచ సౌభ్రాతృత్వానికి నూతన మార్గాలను చేసిందనీ అణ్వాయుధ పరీక్షలు ప్రపంచ శాంతికి భయాందోళనలు కల్పిస్తున్న ఈ తరుణంలో ప్రపంచ సౌభ్రాతృత్వం, అంతర్జాతీయ సోదర భావం ఒక్కటే మానవజాతికి ముక్తి మార్గం చూపించగలవని పేర్కొన్నాడు,

శ్రీ కరీం వందన సమర్పణం చేశారు.

మహబూబ్ నగరంలో రెడ్‌క్రాస్ శిక్షణ శిబిరం

మహబూబ్ నగరం, మార్చి 31

ఉపాధ్యాయుల సౌకర్యార్థం జిల్లా విద్యాశాఖాధికారి నిర్వహించిన రెడ్‌క్రాస్ కౌన్సిలర్ల శిక్షణ శిబిర ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ భాజా అధ్యక్షత వహించారు. సివిల్‌సర్జన్ డాక్టర్ డి రామనాథ్ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

రు. 1650 ఖరీదుచేసే ఒంగోలు ఎద్దు

ఒంగోలు, మార్చి 31

గత ఆదివారంనాడు ఒంగోలు పశు వైద్యశాలలో జరిగిన పశువుల సంతలో 23 ఒంగోలు జాతి ఎద్దులను ఒక్కొక్క దానిని రు. 750 నుండి 1,650 ల వరకు ఖరీదు చేశారు. రెండు ఆవులను ఒకదాన్ని రు 600 లకు మరొకదాన్ని రు. 1000 లకు ఖరీదు చేశారు.

ఆవులను చింతలదీవి పశుపోషణ క్షేత్రానికి, ఎడ్లను నల్లగొండ, మహబూబాదాదు, నెల్లూరు జిల్లాలకు సరఫరా చేశారు.

డబ్బాలలో ఆహార పదార్థాల నిలువ

సుగమంచేసే మేలిరకం "స్పిన్ కుక్కర్" తయారీ

న్యూఢిల్లీ, మార్చి 31

డబ్బాలలో నిలువ చేసేందుకు వీలుగా ఆహారపదార్థాలను తయారు చేసేందుకు మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక విజ్ఞాన పరిశోధనా సంస్థ ఒకమేలిరకం "స్పిన్‌కుక్కర్" సమూనాను రూపొందించింది.

ఈ స్పిన్‌కుక్కర్ సహాయంతో తయారైన ఆహారపదార్థాలను డబ్బాలలో 30 డిగ్రీల సెంటిగ్రేడులో 12 నెలల వరకూ చెడిపోకుండా నిలవ చేయవచ్చునని ప్రయోగాల వల్ల తేలింది.

ఈ పద్ధతిక్రింద డబ్బాలలో నిలవ చేయడానికి అనువుగా ఆహార పదార్థాలను తయారుచేయటానికి ఒకటి నుంచి మూడు నిముషాల కాలం మాత్రమే పడుతుంది. ఇదివరకు అందుకు 20 నుంచి 30 నిముషాల దాకా పటేది ఈ కొత్త కుక్కర్ ఖరీదు ఇప్పుడు దిగుమతి చేసుకోబడుతున్న అట్టి కుక్కర్ ఖరీదులో ఇంచుమించు నాలుగోవంతు మాత్రమే.

ఈ రకం కుక్కర్లను వాణిజ్యపాయిలో ఉత్పత్తి చేయగోరేవారు క్రింది చిరునామాలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి.

కార్యదర్శి, భారత జాతీయ పరిశోధనాభివృద్ధిసంస్థ, మాండీభవనం, లిటన్‌రోడ్డు, న్యూఢిల్లీ-1.

వీధులలో దిష్టిబొమ్మల దహనంపై నిషేధం

హైదరాబాదు, మార్చి 31

పోలీసు కమీషనను పూర్వానుమతి పొందకుండానే వీధులలో ఎక్కడబడితే అక్కడ దిష్టిబొమ్మలు మొదలైనవి తగులబెడుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చిందని హైదరాబాదు నగర పోలీసుచట్టం 67 వ సెక్షనుప్రకారం పూర్వాను మతి లేకుండా పబ్లిక్ సంస్థలలో లేకవీధులలో ఏ విధమైన బొమ్మలు తగులబెట్టకూడదని పోలీసు కమీషనర్ ప్రకటిస్తున్నారు. అందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే 50 రూపాయల వరకు జరిమానా విధించబడుతుంది

బస్సు స్టాండుల నిర్మాణం

మూడు పంచాయతీల దరఖాస్తులు

హైదరాబాద్, మార్చి 31

బస్సు స్టాండుల నిర్మాణానికి, ఉన్న వాటిని అభివృద్ధి పరచటానికి వాటిలో దుకాణాలు, ప్రయాణీకుల విశ్రాంతి మందిరాలు నిర్మించటానికి మొత్తం 42 వేల రూపాయల రుణం కోసం మూడు పంచాయతీలు దరఖాస్తులు పెటకున్నవి

కర్నూలు జిల్లా కోడుమూరు పంచాయతీ, పత్తికొండ పంచాయితీ గుంటూరు జిల్లాలోని మంగళగిరి పంచాయతీవేరి 6 వేలు కోరినవి. (ము. వి.)

ప్రభుత్వ కార్యాలయాల వేళలలో మార్పులేదు

హైదరాబాదు, మార్చి 31

రాష్ట్రం అంతటా ప్రభుత్వ కార్యాలయాలు ఏప్రిల్ ఆగస్టు మధ్య నెలల్లోకూడా ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5 00 గంటలవరకే పనిచేయాలని, విశ్రాంతి విషయం మధ్యాహ్నం 1.00 నుండి 1.45 వరకు అంటే 45 నిమిషాలు ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. అంటే సంవత్సరం పొడుగునా ఆఫీసు పని చేసేవేళలు ఒకేరకంగా ఉంటాయన్నమాట.

ఎగుమతి సరుకులపై ఎక్సైజు సుంకం ముదరా

న్యూఢిల్లీ, మార్చి 31

భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్తువుల తయారీలో ఉపయోగించే సరుకులపై ఎక్సైజు సుంకం ముదరా ఇచ్చే పథకాన్ని 1. సూలు వస్త్రాలు, 2 ఉన్ని వస్త్రాలూ, 3 తివాసీలూ, 4 అల్లిక సరుకులకూ విస్తృత పరచాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర ఆర్థిక ఆదాయపు శాఖ మంత్రిత్వశాఖ యీ వాళ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

వీటిని ఉత్పత్తి చేసేవారు తమ ఫ్యాక్టరీ ప్రాంతంలోని కేంద్ర ఎక్సైజు శాఖ కలెక్టరుకు వ్రాసి యీ పథకం పూర్తి వివరాలను తెలుసుకోవచ్చును

రక్షణశక్తి పెంపుదలకు వార్సా కూటమి నిర్ణయం

సామ్రాజ్య వాద దేశాలు యుద్ధ సన్నాహాలు చేస్తున్నాయని ఆరోపణ

మాస్కో, మార్చి 31

సామ్రాజ్య వాద దేశాలు భారీ ఎత్తున సైనిక సన్నాహాలను చేస్తున్నదనీ, తమ సైనిక పాటవాన్ని పెంపొందించుకొనడానికి అవసరమైన చర్యలు తీసుకొనడానికి నిశ్చయించినట్టు వార్సా కూటమి రాజ్యాలు నిన్న ప్రకటించాయి.

శాంతి, అభివృద్ధులను అరికట్టడానికి నిస్పృహలోనైన సామ్రాజ్య వాద శక్తులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఈ కూటమి పేర్కొన్నది.

సామ్రాజ్య వాద దేశాలు ఆయుధ పోటీని ముమ్మరంగా కొనసాగిస్తున్నాయనీ, సైనిక సన్నాహాలు భారీ ఎత్తున కొనసాగిస్తున్నాయని యూరప్‌లోనూ, ఇతర ప్రాంతాలలోనూ, యుద్ధ స్థావరాలను స్థాపించుకొనడానికై ఆయా దేశాలపై ఒత్తిడి తెస్తున్నాయనీ, అణుక్షేపణి ఆయుధాల నిల్వలను విస్తారంగా పెంచుతున్నాయనీ, ఈ కూటమి పేర్కొన్నది.

పశ్చిమజర్మనీ సైన్యాన్ని దురాక్రమణ జలపడానికి అనువుగా సన్నాహపరుస్తున్నందుకు ఈ కూటమి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులను నిందించింది. ఉభయజర్మనీలతోను శాంతి సంధిని చేసుకోవాలనీ, పశ్చిమ జర్మనీని నిస్సైన్యీకృత మండలంగా రూపొందించాలనీ ఈ కూటమి పేర్కొన్నది పాశ్చాత్య రాజ్యాలు యుద్ధ సన్నాహాలను చేస్తున్నప్పుడు తాము చేతులు ముడుచుకొని కూర్చొనజాలమని ఈ కూటమి రాజ్యాలు స్పష్టం చేశాయి లావోస్‌లో ప్రత్యక్ష సైనిక చర్యలకు సామ్రాజ్య వాద దేశాలు సిద్ధపడుతున్నాయని కూడా ఈ కూటమి విమర్శించింది.

రెండురోజులపాటు జరిగిన సమావేశాల అనంతరం ఈ ప్రకటన చేయబడింది.

నగరంలో లారీ క్రిందపడి బాలుని దుర్మరణం

హైదరాబాద్, మార్చి 31

నిన్న సాయంత్రం, పీల్‌ఖానాలో వేగంగా వెడుతున్న ఒక లారీ క్రింద పడి, బాలుడొకడు మరణించాడు

లారీ డ్రైవరు షేక్‌దావూద్‌ను పోలీసులు అరెస్టుచేసి జామీనుపై విడుదల చేశారు.

ఆర్థిక మంత్రిప్రకటనపట్ల తెలంగాణా ఉపాధ్యాయుల హర్షం

హైదరాబాద్, మార్చి 31

1958 నవంబరు 1 తర్వాత నియమించబడిన తెలంగాణాలోని మెట్రిక్యులేట్ ఉపాధ్యాయులకు అదనంగా చెల్లించిన మొత్తాలను రాబట్టటాన్ని నిలిపివేస్తామనీ, రాబట్టిన సొమ్మును వాపసు చేస్తామనీ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసన పరిషత్తులో చేసిన ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వారు తమ సంతృప్తిని ప్రకటించారు.

1958 నవంబరు 1 కి పూర్వం ట్రైనింగు పొందని మెట్రిక్యులేట్సును తెలంగాణా పాఠశాలల్లో రు 40 లు రు. 45 లు బేసిక్ వేతనంమీద నియమిస్తుండెవారు.దీనికితోడు మామూలు అలవెన్సులు కూడా యిచ్చేవారు. ఈ పద్ధతే, 1959 నవంబరు 1 తరువాత కూడా కొనసాగింది. దీనిని మారుస్తూ ఉత్తరువులేవీ లేకపోవటం వల్ల ఇలా జరిగింది.

ఒక సంవత్సరం తరువాత వేతన సంఘం ప్రత్యేకాధికారి యీ ఉపాధ్యాయులకు రు. 30 లు మాత్రమే కనీసవేతనం ఉండాలని, వారి స్కేలు రు. 30-60 అని ఒక నోట్ జారీ చేశారు. దీని ఫలితంగా హైదరాబాదీ జీతాలు రు. 30లకు తగ్గించారు వీరికి అదనంగా యిచ్చిన పెద్దపెద్ద మొత్తాలను నేటివరకు రాబట్టుతూనే ఉన్నారు.

ఈ తగ్గింపువల్ల దాదాపు 2 వేల మంది ఉపాధ్యాయులు దెబ్బతిన్నారు

వేతనాల సంఘం సిఫారసుల ప్రకారం మిగిలిన కోర్కెలు కూడా తీర్చాలని ఉపాధ్యాయసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వారి కోర్కెలివి: (1) వలంటరి పాఠశాలల ఉపాధ్యాయులకు 1958 నవంబరు 1 నుంచి రు 30-45 స్కేలును వర్తింపచేయాలి. (2) మొదటి ప్రమోషన్ సందర్భంలో తెలంగాణా స్కేల్సు జీతాలు ఉన్నవారందరికి కరువు భత్యాన్ని, నగర భత్యాన్ని రిఫిజుడు రేట్ల ప్రకారం వర్తింప చేయాలి (3) 81-130, 130-190, 154-275 స్కేలు ఉన్నవారందరికి రివైజుడు రేట్ల ప్రకారం 75-150, 90-200, 150-300 స్కేళ్ళ ప్రయోజనాలను వర్తింపచేయాలి.

పొగాకు కార్మికులకు కనీస వేతనాలు

వెంటనే అమలు చేయాలని రాజమండ్రి కార్మికుల అభ్యర్థన

(అంధ్రభూమి ప్రతినిధి)

రాజమండ్రి మార్చి 31

ఆంధ్రా రాష్ట్ర ఐ ఎల్ టి డి కంపెనీ కార్మిక సంఘం (రిజిస్టరు అండ్ రికగ్నైజు) రాజమండ్రి శాఖ 5 వ వార్షిక మహాసభ ఈ నెల 26 న ఆల్ కటిటోట నాళం సత్రపు ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన పందిరిలో శ్రీ సి ఎస్ బాలాజీదాస్ అధ్యక్షతను జరిగింది

జాతీయ గేయంతో సభ ప్రారంభమైంది శ్రీ నల్లా స్వామినాయుడు సంఘం పతాకాన్ని ఎగరవేస్తూ రాష్ట్ర ఐ యల్ టి డి కార్మిక సంఘం జండా క్రింద కార్మికులంతా ఏకీకావడం శుభ సూచకమని, కార్మికులెదుర్కొంటున్న సమస్యలను ఐక్య కార్యాచరణద్వారా పరిష్కరించుకోవాలని ఉద్బోధించారు.

రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ సభను ప్రారంభిస్తూ, పొగాకు పరిశ్రమలో ఆంధ్ర ప్రాంతం భారత దేశానికి తలమానికం అయినా, కార్మికులకు పని విధానంలో నిరత్వం లేక, విపరీత పంట పండే గుంటూరు జిల్లాలో సైతం కార్మికుల పని రోజులు తగ్గిపోవడం పట్ల తమ ఆందోళనను వ్యక్త పరచారు.

బ్రాంచి కార్యదర్శి శ్రీ సి. హెచ్ దేవదానం ప్రవేశపెట్టిన నివేదికను, శ్రీ వీణం నాగేశ్వర్రావుగారు ప్రవేశపెట్టిన ఆర్థిక నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

అధ్యక్షులు శ్రీ జి ఎస్ బాలాజీదాస్ ఉపన్యసిస్తూ మేనేజిమెంటుతో చేసుకున్న ఒప్పందం ద్వారా కార్మికుల వేతనాలు, కరువు బత్తంలో పెంపుదల పొందినా, రిటైర్ అయిన వారిస్థానే బదిలీలు, దీర్ఘకాల వ్యాధులకు, వైద్య సౌకర్యం మొదలైన సౌకర్యాలు మేనేజిమెంటు కల్పించినా, పని రోజులు తగ్గుతున్నందువలన కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, సెమ్మింగు ఆర్డర్లు హెచ్చించి పని రోజులు పెంచాలని మేనేజిమెంటును అభ్యర్థించారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో పార్లమెంటు చేసిన బోనస్ యూనియన్ చట్టమునకు సవరణ ప్రకారం ప్రతి సభ్యుడు నెలకు 25న పై సం॥3 రు. చెల్లించాలనే సభ్యత్వ నిబంధన సీజనల్ కార్మికులకు మినహాయించాలని కోరారు.

సంవత్సరంలో అధికభాగం నిరుద్యోగులగుటవలన అప్పుల భారంతో కుమిలిపోయే సీజను కార్మికులకు పని రోజులుకూడ తగ్గిపోవుట వలన రెండు మాసాల కాలంలో సంపాదించిన వేతనాలు కాబూలీవడ్డీల క్రిందే పోతుందని, యీ పరిశ్రమలో ఉత్పత్తిదారుడు, వ్యాపారులు, కార్మికుల రక్షణకు ప్రభుత్వం పూనుకోవాలన్నారు.

ప్రభుత్వం నియమించిన కనీస వేతనాల సంఘం సిఫారసులను పొగాకు పరిశ్రమలో తక్షణం అమలు చేయాలని, సీజనులో ఎక్కువ పొగాకు కొని నిలువచేసి అన్ని డిపోలలోనూ పని నిరంతరం సాగేటు ఏర్పాట్లు చేయాలని, రాజమండ్రి డిపోలో పనిచేస్తున్న 3,325 మంది కార్మికులకు కనీసం మూడు మాసాలన్నా పని కల్పించాలని తీర్మానించారు.

కంపెనీల పనులను కంపెనీలలో పనిచేస్తున్న వారికే అప్పగించాలి గాని బయటి కంట్రాక్టరులతో చేయించుకోరాదని, నిపుణతను గుర్తించి ప్రమోషనలు కల్పించాలని, సర్వీసులో నిరుద్యోగులైన కార్మికులకు ఇవ్వవలసిన గ్రాట్యుటీ వెంటనే ఇవ్వాలని ఇంకా అనేక తీర్మానాలను ఈ సభలో చేశారు.

తాలుత పండిత్ పంత్ మృతికి సంతాప తీర్మానం కూడా చేశారు.

నూతన సంవత్సరానికి యీ క్రింది వారితో శాఖా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ అధ్యక్షులు, శ్రీయుతులు నల్లా స్వామి నాయుడు. సి హెచ్ దేవదానం ఉపాధ్యక్షులు, శ్రీ కేతా వెంకట నారాయణ కార్యదర్శి, శ్రీయుతులు జక్కల హనుమాళ్ళు, యాళ్ళ ఆనందం సహాయ కార్యదర్శులు, శ్రీ వీణం నాగేశ్వర్రావు కోశాధికారి, మరో 28 మంది కార్య నిర్వాహక వర్గ సభ్యులు.

ఇండోర్, మార్చి 31

మధ్యప్రదేశ్ లోని జబల్పూర్, సాగర్, తదితర పట్టణాలలో జరిగిన అల్లర్లపై విచారణ రహస్యంగా జరపాలని సాగర్‌లో యూనివర్శిటీ వైస్, ఛాన్సెలర్ సూచించారు.

ప్రజలు సంఘటితమై అన్యాయాన్ని ఎదుర్కోవాలి

సోషలిస్టు నాయకుని ప్రకటన

వేటపాలెం, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ వల్లిపోలు సాంబయ్య అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు సత్యాగ్రహోద్యమాలను నిర్వహించడం తప్ప మరో మార్గం లేదంటూ ఈ దిగువ పత్రికా ప్రకటన చేస్తున్నారు.

"నేను 20వ తేది లగాయతు 25 దాకా రాష్ట్ర సోషలిస్టు పార్టి అధ్యక్షుడు శ్రీ వి. ముకుందరెడ్డి గుంటూరు నెల్లూరు, కృష్ణా జిల్లాలలోని పలు కేంద్రాలలో పర్యటించాము

యిందులో తెనాలి, గుంటూరు, చిలకలూరిపేట నేటపాలెము. కావలి చవటపాలెము, ఉరుటూరు, పొమ్రుర విజయవాడ ప్రధాన కేంద్రాలుగా వున్నాయి.

వెళ్ళిన ప్రతిచోట సోషలిస్టు కార్యకర్తలు పార్టీ తీసుకున్న సత్యాగ్రహ కార్యక్రమము దానికి భవిష్యత్తులో గల ఉజ్జలత్వము, పట్ల ఉత్సాహం చూపుతున్నారు బానిస పోకడలు, అలసత్వముతో కార్యకర్తలను సంప్రదించకయే ఎనలేని వాయిదాలతో అపరిత భయంతో వెనుక పార్టీ నాయకత్వం కాలం వెళ్ళబుచ్చుకుని తప్పని సరియైన పరిస్థితి లేర్పడినపుడు తప్పక పోవటం. పార్టీలు కట్టడం. దాకా వచ్చిన సంగతిని అసహ్యించుకుంటున్నారు.

వివిధ సాయిలలో నేడు వేటపాలెము సభలకు మునుపు 'పార్టీ' నిరయము ప్రకారం సభ్యత్వాలు పునరుద్ధరించుకొని ప్రతినిధులుగా పాల్గొనాలని పై ప్రాంతాల వారు అభిప్రాయ పడుతున్నారు.

దేశంలో అవినీతి, లంచగొండితనం పెచ్చు పెరిగి దై

క్రీడాభూమి

భారత్ థాయిలాండ్ బ్యాడ్‌మింటన్ పోటీ

కార్యక్రమంలో మార్పు

హైదరాబాద్, మార్చి 31

ఇక్కడ జరగనున్న భారత, థాయిలాండ్‌బ్యాడ్ మింటన్ మొదటి పోటీ మొదటి ప్రకటించినటువ్ఏప్రిల్ 2, 3 తేదీలలో గాక 3, 4 తేదీలలో జరుగుతుంది

'ఆంధ్ర ప్రదేశ్ బ్యాడ్‌మింటన్ సంఘం గౌరవకార్యదర్శి శ్రీ అహమద్‌హుసేన్ ఈ మార్పును నేడు ప్రకటించారు. థాయ్‌లాండ్ జట్టు రాకలో అలస్యమైనందున ఈమార్పు అవసరమైనది రేపు నగరానికిరావలసిన థాయ్‌లాండ్‌జట్టు ఏప్రిల్ 3వ తేదీ ఉదయం ఇక్కడికి చేరుకొంటుంది

* * *

ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఆటల పోటీలు

భారతజట్టు కార్యక్రమం రద్దు

న్యూఢిల్లీ, మార్చి 31

ఏప్రిల్ నాలుగవ తేదినుంచి హేకింగ్‌లో జరుగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారతజట్టుపాల్గొనబోదని, లోగడ నిర్ణయించిన పర్యటన కార్యక్రమం రద్దుచేయబడినదని భారత టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ప్రకటించింది ఈ నిర్ణయానికి కారణాలు మాత్రం వివరింపబడలేదు ఈ జట్టు ప్రయాణానికి భారత చైనా ప్రభుత్వాలు - అనుమతి ఇవ్వడం, సౌకర్యాలు కల్గించడం జరిగినదనీ, ఈ రద్దు నిర్ణయం ఫెడరేషనే చేసినదనీ తెలుస్తున్నది.

* * *

మలక్‌పేటలో గుర్రపు పందాల మైదానం

హైదరాబాద్, మార్చి 31

పందాలపై లభించే పన్ను వసూళ్లనుమలక్‌పేటలో గుర్రపు పందాలు జరిగే మైదాన అభివృద్ధికై వినియోగించటానికి గాను సికింద్రాబాదు రేస్ క్లబ్‌కు అనుమతి ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది

ఈ క్లబ్‌పై 80 వేలు వార్షిక ఆదాయం లభిస్తున్నది గత 5 ఏండ్ల నుంచి వసూలయిన పందెపు ఫీజు పన్నులను యీ క్లబ్బుకు రుణంగా ఇవ్వడానికి నిశ్చయించారు.

సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గుర్రపు స్వారీలు జరిగే ప్రాంతానికి 6 మైళ్లలోనూ తన మైదానం ఉన్నది దీనిని రెండేండ్లలో కృతం 2 లక్షలకు కొన్నారు 3 ఏండ్లలో యీ మైదానాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించారు.

* * *

జాతీయ కుస్తీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ పస్తాదులు

హైదరాబాదు మార్చి 31

అజ్మీరులో ఏప్రిల్ 19 నుండి జరిగే జాతీయ కుస్తీ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎనుమండుగురు పస్తాదులను పంపవలసి ఉన్నది కుస్తీపోటీలకు ఎన్నిక కాదలచుకున్న పస్తాదులు తమ ఛాయా చిత్రాలను తమ తూకంతోసహా పంపించవలసి ఉంటుంది వివరాలకు శ్రీయుతులు సర్వర్‌ఖాన్, మారుతీరావు జిలానీ హైదరాబాదు స్విమ్మింగ్‌పూల్ ఆపరేటరు కార్యదర్శి (పతేమైదానం కాక్‌టవరు)ను సాయంకాలం 4 నుండి 6 గంటల వరకు సంప్రదించవచ్చు. బరువు ఛాయా చిత్రాలు సమర్పించవలసిన ఆఖరుతేదీ ఏప్రిల్ 3

* * *

బాంబర్ బాలికల పాఠశాలపోటీలు

బంగారు, మార్చి 31

స్థానిక పురపాలక సంఘ బాలికోన్నత పాఠశాల వార్షిక క్రీడోత్సవాలు ఈ నెల 27 న స్త్రీల రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి చందర్‌వేపా అధ్యక్షతను జరిగినవి లేడీస్ క్లబ్ కార్యదర్శి శ్రీమతి బి యల్ భోగేశ్వరరావు పాఠశాలగా వ్యవహరించారు.

శ్రీమతి కె చంద్రపాల్(ఆడిషనల్ కలెక్టర్ సతీమణి) జాతీయజెండా ఆవిష్కరించి. విజేతలకు బహుమతులు పంచారు

విజేతల వివరాలు

75 గజాలు డాష్ సీనియర్సు. 1 టి అరుణ, 2 కె. కస్తూరి, 3 కె సరళ, జూనియర్స్‌లో 1 సి హెచ్ సోహ్నుని 2 పి రజనీమణి 3 వి శాలక్ష్మి, సబ్ జూనియర్సు 50 మీటాలు: 1 టి మాలతి, 2 సి హెచ్ జానకిరాణి, 3 పెద్దేటి జయలక్ష్మి, హర్డిలెసు: 1 పి. సంపూర్ణి. 2 కె. కస్తూరి, 3 యం. స్వర్ణకుమారి త్రీలెగ్‌డ్ రేసు సీనియర్సు: 1 బి రామ పి నిర్మల 2 వి. అన్నపూర్ణ, పి యస్. యల్. ఈశ్వరి, 3 సి హెచ్ కామేశ్వరి, యం రమాదేవి; త్రెడ్ అండ్‌నీడిల్ రేసు. 1 వి. వి. రమణ కుమారి. జి రాంబాయి 2 వి శశికళ వి. బాలసరస్వతి, 3 వి ప్రమీలకె యిందిరావతి ; ప్యాగ్‌హార్స్: పి. సుగుణాబాయి, 2 వి రాజ్యలక్ష్మి 3 కె నక్కుబాయి: అబ్జ్‌కల్ రేసు: 1 కె.కస్తూరి, 2 కె హనుమాయమ్మ 3పి సంపూర్ణ : లెమ్ అండ్ స్పూన్ 1 వి విశాలక్ష్మి, 2 పి నిర్మల. 3పి హెచ్ కామేశ్వర: త్రీలెగ్‌డ్‌రేస్ (సబ్-జూనియర్స్) 1 సి హెచ్ సు జాత, వి విజయలక్ష్మి 2 ఎ నలిని, వైశ్యామల 3 కె కాంతారత్నం, యస్ సరోజని: బాల్‌తో జూనియర్స్ 1 పి రజనీమణి 2 సి హెచ్ జహ్నవి, 3 యం రమాదేవి, బాల్ త్రో సీనియర్సు 1 టి అరుణ; 2 యం స్వర్ణకుమారి. 3 కె కస్తూరి, స్కిప్పింగ్ ఎట్ ది స్పాట్ జూనియర్సు. 1 పి యస్ యల్ ఈశ్వరి 2 జి సుబ్బమ్మ, 3 జి హెచ్ రాజాసువర్ణమాల: సీనియర్స్‌లో, 1 కె హనుమాయమ్మ, 2 సి హెచ్ ప్రమీల 3 పి సంపూర్ణ; స్లోప్‌కికింగ్: 1 బి సుబ్బాబాయి, అండ్ సి హెచ్ జానకి రాణి, 2 జె భ్రమరాంబ, డి సరళాంబ 3 డి భూదేవి అండ్ జానకి; టీచర్సు అబ్జ్‌టికల్ రేస్1 శ్రీమతిసువర్ణాబాయి 2 కుమారి ధనలక్ష్మి, 3 డి ప్రభావతి గేమ్ ఎక్సు (జడిస్) శ్రీమతి భగవత్ (సచార్) 2 శ్రీమతి భోగేశ్వరరావు (ముస్సీ) 3 శ్రీమతి డి రమణమ్మ (త్రివేది) డాడ్జిబాల్ 1 ఎ ఇందిర, 2 ఎ రాధాకృష్ణ 3 కె ఇందిర: విజటర్స్ రన్నింగ్ రేసు 1 జి కమలకుమారి, 2 బి ఇందిర, జి తాయారమ్మ. 3 జె ఆర్ కుమారి: ఫ్యూన్స్ వాకింగ్ రేస్ 1 పి అక్కయ్య, 2 టి పుష్పావతి. 3 పి వెంకటేశ్వర్లు ఫాన్సీ డ్రెస్: 1 కె వసంత, 2 వి భాగ్యలక్ష్మి. 3 పి రజనీమణి అండ్ కె హనుమాయమ్మ.

* * *

ఒంగోలు హైదరీ క్లబ్ ఆటల పోటీలు

ఒంగోలు, మార్చి 31

ఒంగోలు హైదరీక్లబ్ వార్షిక క్రీడోత్సవాలు ఇటీవల గుంటూరు జిల్లా కలెక్టరు, శ్రీ జి వి ఎస్. మణి అధ్యక్షతన జరిగాయి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టరు బహుమతులు పంచారు - శ్రీ రామిశెట్టి ధనంజయరావు (క్లబ్బు కార్యదర్శి) వందన సమర్పణ చేశారు. పోటీలలో నెగ్గినవారి వివరాలు ఈ దిగువ విధంగా ఉన్నాయి.

టెన్నిస్ (జూనియర్) 1. మహమ్మద్ పరీఫ్ 2 సుంకర దశరథ రామిరెడ్డి. స్లోసైకిల్ రేస్: 1 అర్ ధనంజయరావు. 2 మహమ్మద్ పరీఫ్ కాంట్రాక్ట్ బ్రిడ్జి 1 కటారు వెంకటేశ్వర్లు, ఎ ఆర్. కె. మూర్తి 2 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ డి రామచంద్రయ్య రమ్మి: 1 ఏ ఆర్ కె మూర్తి, 2. రొండా రామకృష్ణారెడ్డి.

నైతిక ప్రమాణాల అభివృద్ధికి కృషి

చిత్ర నిర్మాతలకు డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

ఉత్తమ చిత్రాలకు బహుమతుల ప్రదానం

న్యూఢిల్లీ, మార్చి 31

దేశంలోవిచ్ఛిన్నకర ధోరణులను అరికట్టి, ఐక్యతను కాపాడేందుకు చిత్ర నిర్మాతలు తమ చిత్రాలద్వారా కృషి చేయాలని, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్. నేటి సాయంకాలం, అతిసుందరంగా అలంకరించబడిన విజ్ఞాన భవన్‌లో జరిగిన సమావేశంలో, చిత్రనిర్మాతల సుద్దేశించి ఉద్బోధించారు.

1960లో తయారైన ఉత్తమచిత్రాలకు ఉపరాష్ట్రపతి ప్రభుత్వ పతకాలను బహూకరించారు.

నైతిక ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు, భౌతిక ప్రమాణాలను అదుపులో ఉంచుకోవాలని, చిత్ర నిర్మాతలకు ఉపరాష్ట్రపతి సలహా యిచ్చారు. "మనదేశ నైతిక స్థాయిని పెంపొందించేందుకు చిత్ర పరిశ్రమ సహాయకారి కాగలదని నేను విశ్వసిస్తున్నాను" అన్నారాయన

ఉపరాష్ట్రపతినుంచి సినీ కళాకారులు బహుమతులు స్వీకరించేసందర్భంలో విజ్ఞానభవనమంతా ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది

శ్రీ వి శాంతారాం, పృథ్వీరాజ్ కపూర్, హృషీకేశ్ ముఖర్జీ, బలరాజ్ సహానీ, రాజేంద్రకుమార్, జైరాజ్ కపిఫ్, పద్మిని, ఉపాకిరణ్, లలితా పావర్ మున్నగు నటినటులు బహుమతులు పొందారు.

వేదికపై ఉపరాష్ట్రపతి ఆసీనులయ్యారు. వారి కిరుప్రక్కల సమాచార మంత్రి డాక్టర్ బి వి కేస్కర్, ఫిలింఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బి నాగిరెడ్డి, ఆసీనులయ్యారు. వారి వెనుకనే బహుమతులు లభించిన నటినటులు ఆసీనులయినారు

డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, ఇలా అన్నారు. "నేడు బహుమతులు పొందుతున్న వారిలో, ఇదివరకు కూడా ఇలాంటి బహుమతులను పొందినవారున్నారు. దీనిని బట్టివిరు తమ కృషిని చక్కగా కొనసాగిస్తున్నారని విధితమవుతున్నది ఉత్తమ చిత్రాలు నిర్మించడానికి వీరు కృషి సాగిస్తున్నారని అరమవుతున్నది

"నేటి కార్యక్రమంలో మరోసుగుణంకూడా ఉన్నది పురుషులు, స్త్రీలే కాకుండా బాలబాలికలు కూడా యీ బహుమతులు పొందడం హర్షదాయకం. దీనివల్ల వయసునుబట్టి యోగ్యతలను నిర్ణయించలేమనీ తెలుస్తున్నది.

సాంఘికవ్యవస్థ చిత్రాలకున్న ప్రభావాన్ని వ్యక్తీకరించి, రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "కొన్ని దేశాలలో చిత్రాలవల్ల నైతిక పతనం సంభవిస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు అప్పుడప్పుడు మనదేశంలోకూడా వింటున్నాము దృఢనిశ్చయంతో పనిచేస్తే, మన చిత్రాల నైతిక స్థాయిని పెంపొందించవచ్చు"

అంతకుపూర్వం డాక్టర్ కేస్కార్ మాట్లాడుతూ, దేశంలో ఉత్తమచిత్రాలతయారయేందుకు ప్రభుత్వ బహుమతులు ఉత్సాహాన్ని కల్పిస్తున్నాయన్నారు. వినోదాత్మకము, కళాత్మకము అయిన ఉత్తమ చిత్రాలను నిర్మించాలనే సంకల్పం నిర్మాతలలో నేడు అధికంగా కానవస్తున్నది అన్నారు.

ఉత్తమ కథాచిత్రానికి రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని పొందిన శ్రీ హృషీకేష్ ముఖర్జీ డాక్టర్ కేస్కార్ ప్రశంసించారు ఉత్తమ బాలల చిత్రాన్ని నిర్మించి ప్రధాని సువర్ణ పతకాన్ని పొందిన శ్రీ శాంతారాంను కూడా ఆయన ప్రశంసించారు.

ఉత్తమ విద్యావిషయక చిత్రాలకు కూడా బహుమతులు ఇవ్వడం ఈ ఏడాదిలో క్రొత్తగా ప్రారంభిస్తారన్నారు కేస్కార్.

ఫిలిం పరిశ్రమ తరపున ఫిలింఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ, కళాకారులకు, నిర్మాతలకు ప్రభుత్వ బహుమతులు ఉత్సాహాన్ని కల్పిస్తున్నాయన్నారు.

ఫిలిం పరిశ్రమపట్ల ఉన్న ద్వేషభావం క్రమంగా నశించి, సాంఘిక రంగంలో దాని ప్రాముఖ్యాన్ని గుర్తిస్తున్నందుకు ఆయన తన హర్షాన్ని వెలిబుచ్చారు.

నేటికన్నా ఉత్తమ చిత్రాలను తయారు చేయటానికి ప్రయత్నిస్తున్నామన్నారు:

ప్రభుత్వ బహుమతుల కేంద్ర సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. కె సిద్ధాంత సంఘ నివేదికను సమర్పించారు.

అనంతరం బహుమతులుపొందిన 'అనూరాధ' 'కంగా-కుటు' చిత్రాలను అభ్యానితులకు ప్రదర్శించారు.

కాంగోలో పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

నిధి అన్నారు,

మనోనోకు 700 మైళ్ళ దూరంలో ఉన్న కమిన స్థావరంలో భారతసైనికులను ఉంచుతారని ధృవపడని వార్తలు అనేకం ప్రచారంలో ఉన్నాయి

మనోనోను ఓరియంటల్ రాష్ట్రం నుంచి వచ్చిన లుముంబా అనుకూల దళాలు ఈ సంవత్సరారంభంలో వశపరచుకుని, బొంజే ప్రభుత్వానికి ఎదురు తిరిగిన బలుబా తెగ వారి ఉత్తరకటాంగా రాష్ట్రానికి రాజధాని చేశారు

విమానాల మామూలు ప్రయాణాలను ఆపివేయటానికి కారణాల గురించి ఇక్కడ ఐక్యరాజ్య సమితి సైనికాధికారులు పూర్తిగా మౌనం వహించి ఉన్నారు.

ఈ వారం ఆరంభంలో సంప్రదింపుల నిమిత్తం ఎలిజబెత్ విల్లే వెళ్ళిన నిమితి సర్వ సేనాధిపతి జనరల్ సీస్ మెకేవోస్ నిన్న రాత్రి చాలా సేపటి వరకు సలహాదారులతో సమాలోచనలు జరిపారు.

మనోనో కటాంగా సేనల కైవసం

ఎలిజబత్‌విల్, మార్చి 31

ఉత్తర కటాంగాలో బాలుబా తెగవారికి మంచిబలంకల మనోనో పటణాన్ని కటాంగా ప్రభుత్వ దళాలు వశపరచు కున్నట్టు నేడిక్కడ ప్రకటించారు.

ఈ విషయాన్ని నేడిక్కడ పత్రికా గోష్ఠిలో కటాంగా ప్రభుత్వంలోని ముగ్గురు సభ్యులు కలిసి ప్రకటించారు వారి పేరు: ఉపాధ్యక్షుడు జోసెఫ్ కిబ్వే, అంతరంగిక శాఖ మంత్రి గోడ్ ఫ్రాయిడ్ మునంగో, విదేశాంగ మంత్రి ఎఛారిస్ట్ కింబా.

ఎలిజబెత్‌విల్‌కు ఎదురు తిరిగిన బాలుబాతెగవారి కేంద్రమైనమనోనో గురువారంనాడు కటాంగాసేనల వశమైనదట.

కటాంగా సేనలు పట్టణంలో నిరాటంకంగా ప్రవేశించాయట ప్రజలు వారికి సుహృద్భావ పూర్వకంగా స్వాగతం చెప్పారు

అయితేకటాంగాసేనలుమనోనోలో ప్రవేశించే ముందు వారికి కదురు లెంగిక స్టాన్లీవిల్ ప్రభుత్వ అనుయాయులు వీడుగురు హతమార్చ బడ్డారట.

ముందుగా పర్యవేక్షక సంఘ సమావేశం

బ్రిటిష్ ప్రతిపాదనలపై వ్యాఖ్యానిస్తూ ప్రిన్స్ సౌవన్న ఫూమా సూచన

లండన్, మార్చి 31

లావోస్ సమస్యా పరిష్కారానికి బ్రిటన్ చేసిన ప్రతిపాదనలు కొద్ది పాటి మార్పులతో అందరికీ అంగీకారయోగ్యంగా ఉంటాయని తాము అనుకుంటున్నట్టు ప్రవాసంలో ఉన్న లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫూమా నేడిక్కడ అన్నారు.

తమ అభిప్రాయంలో యుద్ధవిరమణకంటె ముందే అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సమావేశం జరిగాలని, అయితే ఆ సంఘం యుద్ధ విరమణపై కూడా తనిఖీ జేయనిచ్చునని అయిన అన్నారు

లావోస్ సమస్యపై బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి లార్డ్ హోం తో నిన్నరాత్రి, లార్డ్ ప్రివిసీల్‌తో ఈ రోజు ఉదయం చర్చలు జరిపిన అనంతరం పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రశ్నలకు ఫ్రెంచిలో సమాధానమిస్తూ ఫూమా పై విధంగా అన్నారు.

తమ విధానానికి వ్యవంచ దేశాల రాజధానులను సందర్శిస్తున్న ప్రిన్స్ ఫూమా రేపు విమానంలో పారిస్ వెడతారు ఏప్రిల్ 13వతేదీ అప్రాంతరలో మాస్కో వెళ్లాగలనని ఆశిస్తున్నానని. అయితే అమెరికా వెళ్లే అవకాశాలు కనిపించటంలేదని ఆయన అన్నారు.

ఇక్కడ తాము జరిపిన చర్చల గురించి ఏమీ వెల్లడించటానికి ఆయన నిరాకరించారు, ఈ విషయం పై వ్యాఖ్య చేయనలసినది బ్రిటిష్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.

అయితే ఫ్రాన్స్ వలెనే బ్రిటన్ కూడా ఎప్పుడూ లావోస్ తటస్థాన్ని బల పరుస్తున్నదని చెప్పటానికి మాత్రం తమకు సంతోషంగా ఉన్నదన్నారు.

1954లో జెనీవా ఒప్పందం కుదిరిన నాటి నుంచి లావోస్‌లో జరిగిన సంఘటనలను వివరిస్తూ ప్రిన్స్ ఫూమా దురదృష్ట వశాత్తున అమెరికా ప్రభుత్వం ఇంతకు ముందు లావోస్ తటస్థంగా ఉండవలసిన అవసరాన్ని అర్థం చెసుకోలేక పోయినదని అన్నారు.

కెన్నెడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా విధానం మారినది

"లావోస్ తటస్థంగాను, స్వతంత్రంగాను ఉండవచ్చునని అధ్యక్షుడు కెన్నెడీ ప్రకటన విని నాకు సంతోషం కలిగినది. ఆ ప్రకటనను ఆధారంగా చేసుకొని శాంతియుత పరిష్కారాన్ని సాధించటానికి, అంతర్యుద్ధాన్ని నివారించటానికి మిత్ర దేశాల సహాయాన్ని అర్థించటానికై నేను ఈ పర్యటన జరుపుతున్నాను" అని ఆయన అన్నారు.

రాజ్యాంగ రీత్యా ఇప్పటికీ లావోస్ ప్రధాన మంత్రి తామేనని చెబుతూ-బ్రిటిష్ ప్రభుత్వం బౌన్ జిమ్‌ను ప్రధానిగా గుర్తిస్తున్నది లావోస్ పై కమ్యూనిస్టులు ఆక్రమణ జరిపినట్టయితే అందరికంటె ముందు యుద్ధానికి దిగేది తామేనని ఆయన అన్నారు.

ఆల్జీరియా శాంతి చర్చలకు అవరోధాలు

:(0):

ప్రస్తుత పరిస్థితులలో ఎవియన్ వెళ్లటం అసాధ్యమని ప్రవాస ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

టూనిస్, మార్చి 31

ఆల్జీరియా ప్రవాస ప్రభుత్వంలో అంతరంగిక వ్యవహారాలమంత్రి మహమ్మద్ యాసిన్ నేడొక ప్రకటన చేస్తూ, ప్రస్తుత పరిస్థితిలో తమ ప్రభుత్వ ప్రతినిధులు ఏప్రిల్ 7 వ తేదీనాడు ఎవియన్‌కు వెళ్ళరని అన్నారు.

ఫ్రెంచి వార్తాసంస్థ విలేఖరి అడిగిన ఒక ప్రశ్నకు టెలిఫోన్ ద్వారా సమాధానం చెబుతూ మంత్రి పై ప్రకటన చేశారు.

అంతకు కొంచెంసేపు ముందే అయిన విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అయిన ఫ్రెంచి ప్రభుత్వ పోటీ జాతీయోద్యమ సంస్థ ఎం ఎన్. ఎ. తోకూడా సంప్రదింపులు కొనసాగించిన పక్షంలో ఆల్జీరియాప్రతినిధి వర్గం ఏప్రిల్ 7వ తేదీనాడు ఎవియన్‌కు వెళ్లటానికి సిద్ధ పతకపోవచ్చునని అధికారికంగా ప్రకటించారు.

ఎం ఎన్ ఎ. తో సంప్రదింపులు జరిగినట్టయితే ఎవియన్ సంప్రదింపుల సమస్య మొదటికి వస్తుందని అయిన అన్నారు.

Printed by K R. Pattabhiram. B A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nandagopal. I. M E.E. for the Pro-Editor- P. Nageshwara Rao.

అఫ్జల్‌గంజ్ మండల కాంగ్రెసు సంఘం

శ్రీ చంద్రభాన్ అధ్యక్షుడుగా ఎన్నిక

హైదరాబాదు, మార్చి 31

అఫ్జల్ గంజ్ మండల కాంగ్రెస్ సంఘానికి శ్రీ చంద్రభాన్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. శ్రీ బి. బాల్ రాజగుప్త ఉపాధ్యక్షుడుగాను, శ్రీ బి. మహేశ్వరశాస్త్రి కార్యదర్శిగాను, శ్రీ అళ్ళరాజయ్య కోశాధికారిగాను, మరో 6 గురు సభ్యులుగాను ఎన్నికైనారు

హైదరాబాదు, మార్చి 31

ఏప్రిల్ 3 నుంచి నగర పోలీసు కమిషనరు శ్రీ బి యస్ కల్యాణరావు 3 నెలల సెలవు మీద వెళ్లుతున్నారు. వారి స్థానంలో పోలీసు సూపరింటెండెంటు, స్పెషలు బ్రాంచి సి ఐ డి శ్రీ స్టాన్లీ పి సాతూర్ తాత్కాలికంగా నగరపోలీసు కమిషనరుగా పని చేస్తారు.

బహుమతి పత్రాల అమ్మకం ఉద్యమం

మేయరు శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్ కృషి

హైదరాబాద్, మార్చి 31

మార్చి 22 న ప్రారంభమైన ప్రత్యేక బహుమతి పత్రాల వారోత్సవం నేటితో సమాప్తమైంది. ఎంత మొత్తం వసూలైంది వివరంగా తెలియకపోయినా, ప్రజల సహకారం మాత్రం చాలా ప్రోత్సాహకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

నేడు మేయరు శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్, కార్పొరేషన్ సభ్యుడు ప్రముఖ వాణిజ్య వేత్త శ్రీ బన్సీలాల్ గుప్తతో కలిసి పత్తార్‌ఘట్టి చార్‌కమాన్‌ల ప్రాంతంలో పర్యటించారు. ఈ ప్రాంతంలోని దుకాణాదారుకు సుమారు 3 వేల విలువగల బహుమతి పత్రాలను అమ్మకం చేశారు. దారిన పోయేవారు అనేకులు తమంతట తాము వెళ్ళిపోయి బహుమతి పత్రాలను కొనటం గమనించవలసిన అంశం.

ఈ ప్రచారానికి ప్రోత్సాహం ఇచ్చేందుకు శ్రీ వేద్‌ప్రకాశ్ అధ్యక్షుడుగా ఒక కేంద్రం సంఘాన్ని నియమించారు.

యజమానులతో సమష్టి సంప్రదింపులు

పార్టీవిశ్వాసాలతో నిమిత్తం పెట్టుకోరాదని కార్మికులకు శ్రీ వి. వి. గిరి సలహా

కోయంబత్తూర్, మార్చి 31

ఏనంమానికి చెందినవారైనా కార్మికులందరి ప్రయోజనాలు ఒకటే గనుక యజమానులకు తమ కొర్కెలను సమర్పించేటప్పుడు అంతా కలిసి సమర్పించాలని కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి నేడు సలహా యిచ్చారు.

యీ సందర్భంలో ఆయన కేరళ కార్మికులను ఉదాహరణగాచూపారు ఈ రాష్ట్రంలో వివిధ రాజకీయ విశ్వాసాలకు కలపార్టీలకు అనుబంధంగా ఉన్న సంఘాలలో సభ్యత్వం కలిగి ఉన్నప్పటికీ తమ హక్కులకు సంబంధించి విరంతాకలిసి యజమానులతో బేరమాడతేరు.

కోయంబత్తూర్ ఉలందక మండ దక్షిణ భారత జవుళి పరిశోధనా సంఘం వారు కలిసి జాతీయ ఉత్పాదక మండలి మద్యానుశాఖ సహకారంతో కర్షక సంఘాల ప్రతినిధులుకోసం ఏర్పాటు చేసిన మూడు వారాల అధ్యయనకోర్సులో ప్రసంగిస్తూ శ్రీ గిరి పై విధంగా అన్నారు.

ఇటువంటి కోర్సు ఏర్పాటు చేయటం మన దేశంలో ఇదే ప్రథమం ఈ కోర్సు చదివిన 15 మంది కార్మికులకు శ్రీ గిరి యోగ్యతా పత్రాలను ఇచ్చారు.

శ్రీ డీన్‌రస్క్ హర్షం

న్యూఢిల్లీ మార్చి 31

బాంకాక్ సీటో సభకు హాజరయిన విదేశాంగ మంత్రులు, చాలా ఉత్సాహంగా ఉన్నట్లు అమెరికా కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్ నేడిచ్చట అన్నారు

నగరంలో నిర్మాణ పనులు

పురపాలక సంఘ ప్రత్యేక సంఘంచే డబ్బు మంజూరు

హైదరాబాదు, మార్చి 31

నగర పురపాలక నిర్మాణ పనుల ప్రత్యేక సంఘం యీ క్రింది పనులను మంజూరు చేసింది రామ్‌కోటి, లింగంపల్లి, జమిస్తాన్‌పూర్ చిక్కడపలి, మల్కాజిగిరి, కవాడిగుడ నియోజక వర్గాలలో మురుగు నీటి కాల్వలకు రు 79 480 లు మంజూరు చేశారు ఇసామియా బజారు, దోమల్‌గూడ, జమిస్తాన్‌పూరు, కవాడిగుడ నారాయణ గుడాలలో సిమెంటు కాంక్రీటురోడ్లు అస్ఫాల్ట్‌రోడ్లు వేయడానికి రు 34 721 లు, రు 22 290లు మంజూరు చేశారు.

రామ్‌కోటి ఇసామియా బజారు చిక్కడపల్లి నియోజక వర్గాలలో బజారు సర్వాలున్నచోట్ల అస్ఫాల్టు రేకులతో పెద్దు వేయటానికి రు 5,782 లు మంజూరు చేశారు

ఇసామియా బజారు, రామ్‌కోటి, నియోజక వర్గాలలో విధి దీపాలకు గాను రు 3900లు మంజూరు చేశారు

వీటికితోడు రామ్‌కోటిలో ఒక స్నానాల గదికి రు 3900 లు, లింగంపల్లి దోమల్‌గుడా పార్కులకు రు 1900 లు మంజూరు చేశారు

స్నేహపూర్వక సూచన

(1వ పేజీ తరువాయి)

ఏ సమస్యా దీనివల్ల పరిష్కారం కాలేదన్నారు.

రాజకీయ వేత్తలు సరిగా ప్రవర్తించినా, ప్రవర్తించకపోయినా, రచయితలు మాత్రం సరియైన మార్గం చూపాలన్నారు. అప్పుడప్పుడు భారత-పాకిస్తాన్ సమస్యలపై ఉభయదేశాల రచయితలు వాడుతున్న భాష పదజాలంతనకు బాధకలిగిస్తున్నదన్నారు. ఇది యీ ఉభయ దేశాల గౌరవ ప్రతిష్టలకు ప్రయోజనకరం కాదన్నారు. మిత్ర భావాన్ని పెంపొందించే విధంగా పదజాలాన్ని వాడాలన్నారు

ఈ సమావేశం మూడురోజులు జరుగుతుంది, పాకిస్తాన్ నుంచి రచయితలు, కవులు, చరిత్రకారులు, కళాకారులు చిత్రలేఖకులు, ఫ్రొఫెసర్లు, పరిశోధకులు హాజరైనారు భారత రచయితలతోను, కళాకారులతోకు వీరు ఉభయ దేశాలకు సంబంధించిన అంశాలపై సంప్రదిస్తారు నేటి సమావేశంలో వ్యాసం సంమాధ్యకుడు డాక్టర్ తారాచంద్ భారత దేశంలోని పాకిస్తాన్ రాయబారి శ్రీ ఎ కె బ్రోహి పాకిస్తాన్ సాంస్కృతికప్రతినిధివర్గాధ్యక్షుడు డాక్టర్ ఐ హెచ్ కురేషి, భారత నాయకుడు శ్రీ జయరాం దాస్ దౌలత్‌రాం ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ మున్నగువారు ప్రసంగించారు.

వెల్లింగ్‌టన్, మార్చి 31

దక్షిణాఫ్రికా తిరిగి కామన్వెల్తులో చేరటానికి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంచగలవని న్యూజిలాండ్ ప్రధాని కీత్ హోలోయ్‌క్ అన్నారు అయితే ఆ దేశానికి తిరిగి సభ్యత్వం లభించాలంటే ముందుగా తన జాతి విచక్షణ విధానాన్ని మార్చుకోటానికి ఆ దేశం నిజంగా సిద్ధంగా ఉన్నట్టు రుజువు కావాలని ఆయన అన్నారు

లక్షలాది యూదుల నిర్మూలన

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు కూడా బాధ్యత ఉన్నదట

టెల్ అవీవ్, మార్చి 31

యుద్ధ సమయాలలో లక్షలాది మంది యూదులు అంత మొందటానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు కూడా బాధనలో పంచుకోవలసి ఉంటుందని ఇజ్రాయిల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ నేడు అన్నారు.

టెల్ అవీవ్ పత్రికా "యెడియోత్ అహార్‌నోత్"లో ప్రచురితమైన ఇంటర్ వ్యూలో గురియన్ 60 లక్షల మంది యూదులు ప్రాణాలు కోల్పోటానికి కేవలం నాజీలే బాధ్యులు కారని అన్నారు.

దొంగలు, క్రూర మృగాల బారి నుంచి మిమ్ము మీరు రక్షించుకొనండి పిస్తోళ్లు, ప్రయాణాలు, నాటకాలు మొదలైన వాటికి ఉపయోగిస్తుంది అరు ఆటోమాటిక్ పాట్లు, బరువు తక్కువ. పెద్ద ధ్వని కళ్లు చెదరే నిప్పు రవ్వలు అపాయము నుంచి కావాడుతాయి ఖరీదు: నెం. 777-రు 6/-; నెం 888- రు. 8/-; నెం 999-రు 13/-25 పాట్లు ఉచితం అదనంగా 100 పాట్లకు రు 3/- లెదర్ కేసుకు రు 4/- లైసెన్సు అవసరం లేదు పోస్టేజి రు 2/- ఒక ప్యాకింగులో పంపేటట్లు రెండు రివాల్వర్లకు ఆర్డరు పంపితే పోస్టేజి ఉచితం

అమెరికన్ ట్రేడర్స్

పి బి నెం. 401, బొంబాయి-7

నేడే చూడండి !! నేడే చూడండి !

డేవర్ ఫిలిమ్స్ వారి కార్మిక విజయం

నటీనటులు జెమినీగణేశన్, ఎస్ వి సుబ్బయ్య, బి. సరోజాదేవి, కన్నాంబ, సూలతి, రీటా.

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30. —రాజశ్రీరిలీజ్—

ప్రతివారు కుటుంబసమేతంగా చూచి తీరవలసిన చిత్రం.

నేడే చూడండి !!

Starring RAJINDRA KUMAR NANDA NALINI JA